



# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 26-05-2023 సంపుటి : 04 సంచిక : 235 పేజీలు : 8 వెల : రూ 3-00

# టిడిపి మహానాడుకు సర్వం సిద్ధం



**దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించిన నేతలు**

**నేడు చంద్రబాబు రాజమహేంద్రికి రాక**

**తగిన భద్రత కల్పించాలని కోరిన అచ్చన్నాయుడు**




రాజమహేంద్రవరం,మే25: రాజమండ్రిలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న టిడిపి భారీగా ఏర్పాట్లు జరగుతున్నాయి. ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావచ్చాయి. మహానాడుకు భద్రతా ఏర్పాట్లు కల్పించాలని రాష్ట్ర డిజిపికి టిడిపి అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు లేఖ రాశారు. రాజమండ్రిలోని కడియం మండలం, వేమగిరి గ్రామంలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగినంత పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రవాణా ఏర్పాట్లు కోసం ఆర్‌సిటిసి ఎండికి కూడా మరో లేఖ రాశారు. మహానాడుకు ప్రజలు విచ్చేసేందుకు అద్దె బస్సులు ఏర్పాటు చేసేలా ఆర్‌టిసి డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడుకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ముస్తాబవుతోంది. వేమగిరి, ధవళేశ్వరం పరిధిలోని మహానాడు ప్రతినిధుల సభ వేదిక ఇప్పటికే సిద్ధమైంది. ఇక్కడ ఏసీ హాల్‌ను కూడా సిద్ధం చేశారు. బహిరంగ సభ ఏర్పాట్లూ దాదాపు కొలిక్కి వస్తున్నాయి. పసుపు తోరణాలతో రాజమహేంద్రవరం వీధులను పసుపుమయం చేస్తున్నారు. కొందరు నేతలు ఇప్పటికే ఇక్కడ బస చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, మాజీ డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప, పొలిట్ బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రామకృష్ణారెడ్డి, గన్నికృష్ణ, ఆదిరెడ్డి వాసు, అనగాని సత్యప్రసాద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గోదావరి జిల్లాలన్నీ పసుపుమయం కావాలని, ప్రతి ఇంటి నుంచి జనం తరలి రావాలని ఇచ్చిన పిలుపు నేపథ్యంలో ఎవరికి వారు పసుపు తోరణాలు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేస్తున్నారు. మహానాడు కార్యక్రమాలు నిర్వహించడానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నానికి రాజమహేంద్రవరం చేరుకోనున్నారు. మంజీరా ఇంటర్నేషనల్ హోటల్‌లో ఆయన దిగుతారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం నిర్వహిస్తారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాల మీద, ఏర్పాట్ల మీద చర్చిస్తారు. ఆయన మూడు రోజులు రాజమహేంద్రవరంలోనే ఉంటారు. మహానాడు తొలిరోజు ప్రతినిధుల సభలో 15 తీర్మానాలపై చర్చ జరుగనుంది. 15 వేల మంది ప్రతినిధులు పాల్గొనేందుకు పెద్ద వేదిక ఏర్పాటు చేశారు. వేదిక మీద చంద్రబాబుతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ ముఖ్యనేతలు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్లమెంటరీ ఇన్‌చార్జిలు ఆశీనులవుతారు. వేదిక మీద సుమారు 300 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఒక్కో తీర్మానంపై కనీసం ఇద్దరు చొప్పున సుమారు 50 మంది వరకూ మాట్లాడే అవకాశం ఉంది. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈనెల 27వ తేదీన జరిగే ప్రతినిధుల సభ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మహానాడు నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అందుకోసం డీజీపీకి లేఖ రాశామన్నారు.

# గ్రూప్-1, 2 ఉద్యోగాల భర్తీకి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్



అమరావతి: గ్రూప్-1, గ్రూప్-2 ఉగ్యోగార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించింది. త్వరలో గ్రూప్-1, 2 ఉద్యోగాలను భర్తీ చేయనుంది. గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్లకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అతి త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుంది. దాదాపు వెయ్యికి పైగా పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది.కాగా గురువారం ఉదయం ఈ పోస్టుల భర్తీపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. సీఎం ఆదేశాల మేరకు ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ చురుగ్గా సాగుతోందని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల నుంచి ఖాళీల వివరాలు తెప్పించుకున్నామని వెల్లడించారు. నోటిఫికేషన్ జారీకి అవసరమైన కసరత్తు తుదిదశలో ఉందని తెలిపారు.గ్రూప్-1కి సంబంధించి సుమారు 100కిపైగా పోస్టులు, గ్రూప్-2కు సంబంధించి సుమారు 900కిపైగా పోస్టులు, మొత్తంగా 1000కిపైగా పోస్టులు భర్తీచేయనున్నామని తెలిపారు. వీలైనంత త్వరలో దీనికి సంబంధించి నోటిఫికేషన్ జారీచేయాలని సీఎం ఆదేశించారని. పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడి తదితర అంశాలపైనా దృష్టిసారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని వెల్లడించారు. అతి త్వరలో నోటిఫికేషన్ విడుదల కానుందని పేర్కొన్నారు.

# పేదరిక నిర్మూలనకు పార్లమెంట్ వేదిక కావాలి

**కొత్త పార్లమెంట్ నిర్మాణాన్ని స్వాగతిస్తూ బాబు ట్వీట్**

అమరావతి,మే25: పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభోత్సవంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. కొత్త పార్లమెంట్ భవన నిర్మాణం చరిత్రాత్మకమైందని, చారిత్రాత్మక కట్టడాన్ని నిర్మించడంలో దోహదపడిన ప్రధాని మోదీకి, కేంద్రానికి అభినందనలు తెలుపుతున్నట్లు చంద్రబాబు ట్విట్టర్‌లో పేర్కొన్నారు. చట్టాల రూపకల్పనకు పార్లమెంటు భవనం వేదిక కావాలని, 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే నాటికి పేదలు లేని దేశం కోసం కొత్త పార్లమెంట్ భవనం దిక్సూచి కావాలని చంద్రబాబు అన్నారు. కాగా.. మహానాడు వేదికగా ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుతామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. చంద్రబాబు డిజిటల్ సంతకంతో ప్రతినిధుల సభకు ఆహ్వానాలు అందిస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవన్ని ప్రపంచానికి ఎన్టీఆర్ చాటి చెప్పారని, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గణాత్మక మార్పులకు ఎన్టీఆర్ నాంది పలికారని చంద్రబాబు వెల్లడించారు. రాజమండ్రి(వేమగిరి) మహానాడులో అన్ని అంశాలపై చర్చలు జరుపుతామన్నారు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై చర్చిద్దామని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక, అప్రజాస్వామిక విధానాలపై చర్చిస్తామని చంద్రబాబు వెల్లడించారు. మే 28న భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు.

# టిడిపి శ్రేణులకు చంద్రబాబు ఆహ్వానం

**డిజిటల్ సంతకాలతో ఆహ్వాన పత్రిక**

రాజమహేంద్రవరం,మే25:ఎన్నికలకు సరిగ్గా ఏడాది ముందు కదనోత్సాహంతో 'మహానాడు 2023'కుతెలుగుదేశం పార్టీ సిద్ధమైంది. రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో ఈనెల 27, 28 తేదీల్లో తలపెట్టిన ఈ పసుపు శ్రేణుల పండగకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మొదటి రోజున ప్రతినిధుల సభ, రెండో రోజున ఎన్టీఆర్ జయంతి, బహిరంగ సభ జరగనున్నాయి. ఈ మేరకు 'మహానాడు పార్టీ ప్రతినిధుల సభకు ఆహ్వానము' పేరిట పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆహ్వానాలు పంపిస్తున్నారు. తన డిజిటల్ సంతకంతో ఉన్న ఆహ్వాన పత్రికలతో పార్టీ కేడర్‌ను ఆహ్వానించారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మన ప్రియతమ నాయకులు, రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పునకు నాంది పలికిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాలను మహానాడు వేదికగా మరింత ఘనంగా జరుపుకుంటుంది తెలుగుదేశం. అలానే అన్నగారి జయంతి సందర్భంగా ప్రతి యేటా పార్టీ ప్రతినిధుల మహానాడును మే 27న జరుపుకోవడం మన సంప్రదాయం. రాజమహేంద్రవరం (వేమగిరి)లో నిర్వహిస్తున్న మహానాడులో రాజకీయ, సాంఘీక, ఆర్థిక, ఆరోగ్య, సంస్థాగత అంశాలపై మరియు ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలు, అప్రజాస్వామిక విధానాలపై చర్చ జరుగుతుంది.

# డెహ్రాడూన్ ఢిల్లీ మధ్య వందే భారత్

**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,మే25: ఉత్తరాఖండ రాజధాని డెహ్రాడూన్ నుంచి దేశ రాజధాని న్యూఢిల్లీతో కలుపుతున్న తొలి సెమీ-హై స్పీడ్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీగురువారం జెండా ఊపి ప్రారంభించారు. వివిధ మార్గాల నుంచి ఢిల్లీని కలుపుతున్న ఆరవ వందే భారత్ రైలు ఇది. ఇప్పటివరకు దేశ రాజధాని ఢిల్లీకి అజ్మీర్, వారణాసి, కత్రా, భోపాల్, అంబ్ అందౌరాల ప్రాంతాలను కలుపుతూ వందే భారత్ రైళ్లతో అనుసంధానించారు. కాగా ఉత్తరాఖండ్ మొదటి వందే భారత్ సెమీహైస్పీడ్ రైలు భారతదేశంలో 18వది. ఉత్తరాఖండ్ తొలి వందేభారత్ రైలు డెహ్రాడూన్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ వరకు మొదటి పరుగును ప్రారంభించింది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు స్వదేశీయంగా తయారు చేయబడింది. ఇందులో ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉన్నాయి. ప్రత్యేకించి ఉత్తరాఖండ్‌కు ప్రయాణించే పర్యాటకులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాల కొత్త శకాన్ని తెలియజేస్తాయి. కవాచ్ టెక్నాలజీతో సహా అధునాతన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. ఈనెల 29 నుంచి ఢిల్లీ-డెహ్రాడూన్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. కేవలం 4 గంటల 45 నిమిషాల ప్రయాణ సమయంతో 302 కి.మీ. ప్రయాణించవచ్చు. బుధవారం మినహా వారంలోని అన్ని రోజులలో నడుస్తుంది. ఢిల్లీ-డెహ్రాడూన్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ టిక్కెట్ ధర ఏసీ చైర్ కార్: గత వారం ఒడిశా నుంచి తొలి వందే భారత్ ప్రారంభమైంది. పూరీ-హౌరా మధ్య నడుస్తుంది. హౌరా-పూరీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మే 18న ప్రధాని నరేంద్ర మోదీ పూరీ నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. మే 20న వాణిజ్య సేవలను ప్రారంభించారు.

# నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవం

**హాజరవుతామంటూ సిఎం జగన్ ట్వీట్**



అమరావతి,మే25: నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంపై దేశ వ్యాప్తంగా రాజకీయం జరుగుతోంది. రాష్ట్రపతి చేతుల మీదుగా కాకుండా ప్రధాని మోదీ పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని.. తాము ఈ కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేస్తున్నామని 19 విపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. ఈ క్రమంలో ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నూతన పార్లమెంట్ భవనం ప్రారంభానికి వైసీపీ హాజరు అవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ అభినందనలు తెలిపారు. తాము మహత్తర ఘట్టానికి హాజరవుతామని ట్వీట్ చేశారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించి జాతికి అంకితం చేస్తున్న ప్రధాని మోదీకి అభినందనలు. పార్లమెంటు అంటే ప్రజాస్వామ్యానికి దేవాలయం. దేశ ఆత్మను పార్లమెంట్ ప్రతిబింబిస్తుంది.

# నియోజకవర్గానికి 25 వేలమంది రాక

**అంచనా వేస్తున్నమహానాడు కమిటీ**

రాజమహేంద్రవరం,మే25: రాజమహేంద్రవరంలో జరిగిన టీడీపీ మహానాడు నిర్వహణ కమిటీల సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి నుంచి నియోజకవర్గాలవారీగా ఎంతమంది జనం వస్తారో ప్రాథమికంగా అంచనా వేశారు. దాని ప్రకారం ఒక్కో నియోజకవర్గంనుంచి సరాసరి 15 వేల నుంచి 25 వేల మంది వరకు వస్తారని లెక్క తేలింది. ఇందుకోసం బస్సులు కావాలని ఎక్కడికక్కడ డిపో మేనేజర్లను, జిల్లా కేంద్రాల ఆర్టీసీ ఉన్నతాధికారులకు టీడీపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు విజ్ఞప్తి చేశారు. కానీ, ఇంతవరకు సమాధానం లేదు. రాజమహేంద్రవరంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే టీడీపీ మహానాడు విజయవంతం కాకుండా జగన్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోంది. నియోజకవర్గాల నుంచి ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరాకుండా చేసేందుకు కుయుక్తులు ప్రారంభించింది. రెండ్రోజులపాటు మహానాడు కోసం బస్సులు కావాలని టీడీపీ నాయకులు ఎక్కడికక్కడ స్థానిక ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేస్తే ఇంతవరకు ఒక్క బస్సు కూడా ఇవ్వడానికి అంగీకరించలేదు. ప్రైవేటు బస్సులు, కార్లు, ఇతర వాహనాల కోసం ప్రయత్నాలు చేస్తున్నా.. వారూ ఇవ్వడం లేదు. ఆర్టీవోలనుంచి పరోక్ష బెదిరింపులే కారణమని తెలుస్తోంది. ఆర్టీసీ అధికారులకు ఫోన్లు చేస్తే చూస్తున్నామని ఒకసారి, అసలు బస్సులు లేవని ఒకసారి.. ఇవ్వలేమని ఇంకోసారి చెబుతున్నారు. దీనిపై లోతుగా ఆరాతీస్తే కాకినాడ, కోనసీమ, రాజమహేంద్రవరం ఆర్టీసీ అధికారులకు మూడు రోజుల కిందట ప్రభుత్వ పెద్దల నుంచి ఫోన్లు వచ్చినట్లు తెలిసింది.

# సుప్రీంలో కొత్త పార్లమెంట్ పంచాయితీ

**రాష్ట్రపతి ప్రారంభించేలాకోరుతూ పిటిషన్**

న్యూఢిల్లీ,మే25: కొత్త పార్లమెంట్ పంచాయితీ అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. నూతన పార్లమెంట్‌ను భారత రాష్ట్రపతి ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్లమెంట్ కొత్త భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారన్న వార్తలపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. రాజ్యాంగాధినేత అయిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా కాకుండా.. ప్రధాని చేతుల మీదుగా ఈ భవనాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్యంపైనే దాడిగా అభివర్ణించాయి. ఇలా చేయడమంటే రాష్ట్రపతిని అవమానించినట్లేనని విపక్ష నేతలు మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రారంభోత్సవం పై పిటిష్ దాఖలు అయ్యింది. ఈ నేపథ్యంలో.. ఆదివారం జరగనున్న పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు పేర్కొంటూ కాంగ్రెస్ సహా 19 పార్టీలు సంయుక్త ప్రకటన జారీ చేశాయి. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, జనతాదళ్ (యునైటెడ్), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, శివసేన,సీపీఎం, సీపీఐ, సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, ఝార్ఖండ్ ముక్తి మోర్చా, నేషనల్ కాన్ఫరెన్స్, కేరళ కాంగ్రెస్ (మణి), ఆర్ఎస్‌పీ, వీసీకే, ఎండీఎంకే, ఆర్ఎల్‌డీ పార్టీలు ఈ ప్రకటనపై సంతకం చేశాయి.

# సంపాదకీయం

శుక్రవారం 26-05-2023

## ఐక్యతా రాగం సాధ్యమేనా

2024 సాధారణ ఎన్నికల నాటికి బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాల కూటమిని పటిష్టం చేయాలన్న లక్ష్యంతో బీహార్ సీఎం నితీష్ కుమార్ వరుసగా విపక్ష నేతలతో సమావేశమవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేను సోమవారం కలుసుకుని చర్చలు జరిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. త్వరలోనే ప్రతిపక్షాల సమావేశం జరగనున్నట్లు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ తెలిపారు. తేదీని ఒకట్రెండు రోజుల్లో ప్రకటిస్తామన్నారు. ఈ భేటీకి అన్ని పార్టీలు హాజరవుతాయని అన్నారు. మరోవైపు ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నీతీశ్ కుమార్, తేజస్వి యాదవ్, ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లాతోపాటు పలు విపక్ష నేతలు హాజరైన విషయం తెలిసిందే. దీని ద్వారా తాము ఐక్యంగా ఉన్నామని చెప్పే ప్రయత్నం విపక్ష పార్టీలు చేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నితీష్‌తో భేటీకి ముందు కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ట్వీట్ చేశారు. ఇప్పుడు దేశం సమైక్యంగా ఉంది.. ప్రజాస్వామ్య బలం మా సందేశం అని ట్వీట్ చేశారు. రాహుల్‌గాంధీతో కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నితీష్‌కుమార్‌తో చర్చించినట్లు తెలిపారు. దేశానికి కొత్త దిశను అందించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామన్నారు. నితీష్ కుమార్ ఆదివారం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కలుసుకుని విపక్షాల ఐక్యతపై చర్చించారు. కేంద్రం జారీచేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరాటంచేసేందుకు సిద్ధమైన కేజ్రీవాల్‌కు తన సంఘీభావాన్ని ప్రకటించారు. ఆ మర్నాడే రాహుల్, ఖర్గేలతో ఈ సమావేశం జరగడం ప్రాముఖ్యత సంతరించుకుంది. కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలుసుకున్న నితీష్.. కేంద్రంతో ఢిల్లీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సంక్షోభంపై ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించారు. మరోవైపు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో సిద్దరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఒక విధంగా ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం . బీజేపీయేతర పక్షాల ఐక్యతకు వేదికగా మారింది. అంతే కాకుండా కాంగ్రెస్ లో మారిన సంస్కృతికి దర్పణంగా కనిపించింది. సిద్దరామయ్య ముఖ్యమంత్రిగా, డీకే శివకుమార్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా మరో ఎనిమిది మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గేకు ఇరువైపులా సిద్దరామయ్య, డీకే శివకుమార్ లు చేతులు పట్టకుని నిలుచున్నారు. వీరికి వెనుకగా కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్, ప్రియాంకలు నిలబడ్డారు. ఏ విధంగా చూసినా ఇది ఒక కొత్త దృశ్యం. కాంగ్రెస్ లో గాంధీ నెహ్రూ కుటుంబం స్వయంగా తమ ఆధిపత్యాన్ని తగ్గించుకుని పార్టీలో ప్రజాస్వామ్యానికి పెద్ద పీట వేసిన సందర్భంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదలా ఉంటే ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్, రాజస్థాన్ సీఎం గెహ్లాట్, ఛత్తీస్‌గర్ సీఎం భూపేశ్ భగేల్, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్ ఫరూక్ అబ్దుల్లా తదితరులు హాజరయ్యారు. అలాగే రాజకీయవేత్తగా మారిన నటుడు కమల్ హాసన్ కూడా హాజరయ్యారు. ఆహ్వానం అందినప్పటికీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తెలంగాణ సీఎం కేసీఆర్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ లు గైర్హాజరయ్యారు. అయితే కర్నాటకలో కాంగ్రెస్ విజయం, ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమానికి పలు బీజేపీయేతర పార్టీల అధినేతల హాజరు జాతీయ స్థాయిలో బీజేపీయేతర కూటమి బలోపేతం అవుతోందనడానికి స్పష్టమైన సంకేతాలను ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాది గడువు ఉంది. ఈ లోగా పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వాటిలో బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో పార్టీలూ ఏకమౌతాయన్న అంచనాకు రావడానికి సిద్ధరామయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమం దోహదపడిందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయాలని అంశంపైనా వారిద్దరి మధ్యా చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. కేంద్రంలో ఎన్డీయే సర్కార్‌కు వ్యతిరేకంగా ఏకమయ్యేందుకు ప్రయత్నిస్తున్న విపక్షాలన్నీ త్వరలో సమావేశం కాబోతున్నాయి. అయితే, ఈ సమావేశం ఎక్కడ జరుగుతుంది? ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని ఒకట్రెండు రోజుల్లో వెల్లడించనున్నట్టు కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ ఎక్సరే మిషన్లు



నంద్యాల మా ప్రతినిధి మే 25 విభారె న్యూస్ :-సామాజిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసిన ఎక్సరే మిషన్లు కంప్యూటెడ్ రేడియాగ్రఫీ సిస్టం పనిచేయని కారణంగా డిజిటల్ ఎక్సరేలు వినియోగంలో లేవనిజిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్. జవహర్ రెడ్డికి నివేదించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె. ఎస్. జవహర్ రెడ్డి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి స్పందన అర్జీల పరిష్కారం, భూముల రీ సర్వే, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, నాడు నేడు, జగనన్న

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

విద్యా కానుక కిట్లు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని 13 సామాజిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేసిన ఎక్సరే మిషన్లు కంప్యూటెడ్ రేడియాగ్రఫీ సిస్టం పనిచేయని కారణంగా డిజిటల్ ఎక్సరేలు వినియోగంలో లేవని సి.ఎస్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఆరోగ్య కేంద్రాల్లో ఆపరేషన్ థియేటర్ సంబంధించిన పరికరాలను కూడా పంపిణీ చేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. ఎక్సరే మిషన్లకు సంబంధించి రాష్ట్రస్థాయిలో సంబంధిత కంపెనీ ఏజెన్సీలకు ఎక్సరే మిషన్ల టెక్నికల్ సమస్యలు తొలగించమని సూచించామని సంబంధిత ఆరోగ్య శాఖ కార్యదర్శి కలెక్టర్ కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పాఠశాలల్లో నాడు నేడు కింద చేపట్టిన నిర్మాణ పనుల్లో 30 శాతం మాత్రమే నిధులు ఖర్చు పెట్టారని ఈ నెలాఖరులోపు మిగిలిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవన నిర్మాణాలలో భాగంగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలకు సంబంధించి ఇప్పటివరకు 32 పూర్తి చేశారని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఇంకా ప్రారంభించని హెల్త్ క్లినిక్ లను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

పదవ తరగతి, ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు మళ్లీ విద్యాలయాల్లో చదివేందుకు అడ్మిషన్స్ తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం కింద కాంటాక్ట్ ఆపరేషన్లు అన్ని మౌలిక వసతులున్న ప్రభుత్వ, ప్రవేట్ హాస్పిటల్లో చేయించేందుకు చర్యలు తీసుకోవాలని వైయస్సార్ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు.

# జగనన్న ఆదేశాలు వాలంటీర్లకు ఘన స్వాగతం పలుకుతున్న గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి



చిట్టమూరు తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిట్టమురు మండలం వాలంటీర్లకు సన్మానం. ×బి గ్రామ స్వరాజ్యం దిశగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన విప్లవాత్మక చర్యలలో భాగంగా ఏర్పడిన గ్రామ సచివాలయ వ్యవస్థలో వాలంటీర్లుగా సేవాలందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న వాలంటీర్లను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నానని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు తెలిపారు..చిట్టమురు మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..,బి బిఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అండగా అమలుచేస్తున్న నవరత్నాల పథకాలను ప్రజల గడపలలోకి తీసుకెళ్లడంలో వాలంటీర్లు ముఖ్యభూమిక పోషిస్తున్నారని, పెన్షన్ల వృద్దులు, ప్రత్యేక ప్రతిభావంతులు పంచాయతీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి నుండి ప్రతీనెలా మొదటి తేదీన వారి ఇంటికే పెన్షన్ అందిస్తూ వారి కుటుంబసభ్యులలా వాలంటీర్లు మారారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారి వారి ఇండ్లకు వెళ్తుంటే మా వాలంటీర్ చాలా బాగా పనిచేస్తున్నారని అందరూ మెచ్చుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీల ఆమోదం ఉండాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అర్హతే ప్రామాణికం అని అర్హత ఉంటే ప్రజల ఇండ్ల వద్దకే వాలంటీర్లు వెళ్ళి దరఖాస్తు చేసి వారికి అందిస్తున్నారని వాలంటీర్ల సేవలను కొనియాడారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం వాలంటీర్ల ను సన్మానించిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావు బిఈ కార్యక్రమంలో మండలం వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# వ్యక్తిపై హత్యాయత్నం



గడివేముల రూలర్:- మండల పరిధిలోని ఎల్ కే తాండ గ్రామంలో బుధవారం పాత కక్షలతో కరెంటు లేని సమయంలో రాత్రి సుమారు 10:30 గంటలకు బిలావత్ శంకర్ నాయక్ అనే వ్యక్తి (53) పెళ్లికి పోయి వస్తుండగా అదే గ్రామానికి చెందిన నుల్కవత్ స్వామి నాయక్ మరియు అదే కుటుంబానికి చెందినటువంటి ఐదు మంది కలిసి తమ సొంత కారులో గొడ్డలితో ఇనుపరాడ్లతో దాడి చేసి గాయపరిచారు. విషయం తెలుసుకున్న శంకర్ నాయక్ బంధువులు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకోగా కారు అక్కడే వదిలి పారిపోయారు. శంకర్ నాయక్ బంధువులు 108 వాహనం కోసం సంప్రదించగా ఆ సమయంలో 108 వాహనాలు అందుబాటులో లేని కారణంగా బంధుమిత్రులు వైద్య నిమిత్తము కోసం ఆటోలో నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స చేసి పరిస్థితి విషమం కావడంతో వైద్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి రేఫర్ చేశారు.

# పనిచేయని చేతిపంపులు...!

### మరమ్మత్తులకు దిక్కులేదు....!




మే25 కుక్కునూరు వి. విశ్వనాథ్ మండలంలోని పలు గ్రామాలలో చేతిపంపులు నిరుపయోగంగా ఉన్నాయి. సంవత్సరాలుగా పలు చేతిపంపులు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో గ్రామాల్లో నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. అన్ని గ్రామాల్లో వేసవి కాలన్ని దృష్టిలో పెట్టుకొని వాటిని మరమ్మతులు చేయిస్తే కొంత వరకు నీటిసమస్యను అధిగ మించవచ్చు. కానీ అధికారులు ఆ దిశగా పనిచేయడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. తీవ్ర నీటి సంక్షోభం మధ్య, గ్రామాలు ఎండిపోయిన బోర్లు, బావులు మరియు చెరువులతో పోరాడుతున్నాయి, త్రాగడానికి నీటి కొరతను తీవ్రం చేస్తోంది. భూగర్భజలాల క్షీణత, సరైన వర్షపాతం లేకపోవడం, సమాజాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది, నివాసితులు తాగునీటి అవసరాల కోసం శుద్ధమైన నీటిని కూడా పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా, నీటి నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు కేటాయించిన నిధుల వినియోగంపై అక్రమార్జన ఆరోపణలు అనుమానాలకు తావిస్తున్నాయి. వేసవికాలం దాని ప్రభావంతో, నీటి కొరత యొక్క తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరుకుంది, వారి ప్రాథమిక నీటి వనరుగా చేతి పంపులపై ఆధారపడే నివాసితుల దుస్థితి తీవ్రమవుతుంది. దురదృష్టవశాత్తూ, ఈ చేతి పంపులు శిథిలావస్థలో ఉన్నాయి, కొరతను మరింత పెంచుతున్నాయి మరియు గ్రామస్థులకు వారి ప్రాథమిక అవసరాలను తీర్చడం మరింత సవాలుగా మారింది. గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో ఉండే నీటి వనరులను అందించడంలో చేతి పంపుల ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, ఈ కీలకమైన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తులు చేయడం చాలా నిర్లక్ష్యం చేయబడినట్లు కనిపిస్తోంది. మరమ్మతులు చేయబడన చేతి పంపులు లెక్కలేనన్ని వారి రోజువారీ కష్టాలను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ పని చేయని చేతి పంపులు విస్తృత సంక్షోభాన్ని సృష్టించాయి, ఇది పట్టణ మరియు గ్రామీణ నివాసితుల జీవితాలను ప్రభావితం చేసింది. తాగడం, వంట చేయడం మరియు వ్యక్తిగత పరిశుభ్రతతో సహా వారి రోజువారీ ఫంక్షనల్ హ్యాండ్ పంప్‌లు లేకపోవడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయి, ఎందుకంటే కుటుంబాలు ప్రత్యామ్నా య నీటి వనరుల కోసం వెతకడానికి లేదా అధిక ధరలకు నీటిని కొనుగోలు చేయడానికి విలువైన సమయాన్ని మరియు వనరులను వెచ్చించవలసి వస్తుంది. నీటి అవసరాల కోసం చేతి పంపులపై ఎక్కువగా ఆధారపడే వారు పరిమితమైన లేదా స్వచ్ఛమైన నీటికి ప్రావ్యత లేకుండా ఉన్నారు. కొనసాగుతున్న నీటి సంక్షోభంతో సతమతమవుతున్న స్థానిక సంఘాలకు పెద్ద ఎదురుదెబ్బగా, చేతి పంపులపై ఎలాంటి మరమ్మతులు నిర్వహించడం లేదని నిర్ధారించబడింది, ఇది భయంకరమైన పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది. తక్షణ ఉపశమనం కనుచూపువేరలో లేకపోవడంతో, నివాసితులు తమ ప్రాథమిక నీటి అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. నీరు అవసరమైన వనరు అయినందున, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్య అవసరం. అన్ని స్థాయిలలోని ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు మరియు సంబంధిత వాటాదారులు ప్రభావిత ప్రాంతాలలో చేతి పంపుల మరమ్మత్తు మరియు నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వడానికి బలగాలు చేరాలి. ఈ గంభీరమైన పరిస్థితిని సరిచేయడానికి మరియు సంఘాల బాధలను తగ్గించడానికి తగిన నిధులు, సమర్థవంతమైన సమన్వయం మరియు మరమ్మతు కార్యక్రమాలను సకాలంలో అమలు చేయడం చాలా అవసరం.

# చిన్న వయసులోనే పిల్లలకు.. కరాటే నేర్పించడం మంచి శుభ పరిణామం

### అన్నమయ్య జిల్లా ఎస్పి జాఫర్ ఆత్మకూరు పట్టణంలో తైక్వాండో కరాటే సేవలు మరువలేనివి

ఆత్మకూరు 25 వేసవికాలంలో చిన్నపిల్లలకు మరియు విద్యార్థులకు ధైర్యంగా ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొనే విధంగా ముందు ఉండాలంటే కరాటే ముఖ్యమని అన్నమయ్య జిల్లా ఎస్పై జాఫర్ తెలిపారు గురువారం పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో తైకండా కరాటే శిక్షణ తరగతులకు ఎస్పై జాఫర్ భాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు శిక్షణ తీసుకుంటున్న చిన్నారులకు విద్యార్థులకు అరటి పండ్లు బిస్కెట్లు మరియు ఇతర అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎస్పై మాట్లాడుతూ చిన్నపిల్లలు క్రమశిక్షణతో చిన్న వయసులోనే గురువులను పెద్దలను గౌరవించే భావన వారిలో వస్తుందని తెలిపారు శారీరకంగా ఉల్లాసంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని గుర్తు చేశారు పిల్లలు మారుతున్న జీవన విధానంలో సమయపాలన చిన్న వయసులోనే పాటిస్తే రాబోయే భావితరాలలో మంచి ఉన్నత స్థానంలో వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకున్న వారు అవుతారని వివరించారు వేసవికాలంలో పిల్లలకు తైక్వాండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరాటే శిక్షణ సేవలు ఆత్మకూరు పట్టణ చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతున్నందుకు శిక్షణ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోచ్ షబ్బీర్ హుస్సేన్ ఖాజా హుస్సేన్ సామన్న పిఈటి శంకర్ సామాజిక సేవకుడు నాగ స్వామి చిన్నారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కొలువుల కోతతో ఉత్పాదకత మెరుగు : లేఆఫ్స్‌కు ట్విట్టర్ బాస్ కొత్త భాష్యం



న్యూయార్క్ : పనితీరు, ఉత్పాదకతను మెరుగుపరుచుకునేందుకు టెక్ దిగ్గజాలు కొలువుల కోతకు తెగబడాలని ట్విట్టర్, టెస్లా అధిపతి ఎలన్ మస్క్ సూచించారు. ట్విట్టర్‌లో లేఆఫ్స్ అనంతరం ఉత్పాదకత పెరిగిందని అందరూ దీన్ని అనుసరించాలని వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను తాను టేకోవర్ చేయకముందు పరిస్థితిని వివరిస్తూ కంపెనీలో ప్రతి పదిమందిలో తొమ్మిది మంది ఉత్పాదకతను తగ్గించారని అన్నారు.గత ఏడాది అక్టోబర్‌లో ట్విట్టర్‌ను మస్క్ టేకోవర్ చేసిన అనంతరం కంపెనీ ఉద్యోగులు 7500 మంది నుంచి 3500 మందికి తగ్గించారు. ఆపై మరికొందరని తదుపరి నెలల్లో మస్క్ సాగనంపగా, ఆయన అనుసరించిన కఠిన వర్క్ కల్చర్‌ను వ్యతిరేకిస్తూ పలువురు ట్విట్టర్‌కు గుడ్‌బై చెప్పారు. దీంతో ట్విట్టర్‌లో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 1500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సిలికాన్‌వ్యాలీలో పలు కంపెనీలు తమ పనికి ఎలాంటి విలువను జోడించలేని పరిస్థితిని ఈ ఇంటర్వ్యూలో మస్క్ ప్రస్తావించారు.ఉత్పాదకతపై ప్రభావం లేకుండా కొలువుల కోత చేపట్టవచ్చని అసలు ఉద్యోగుల కుదింపుతో ఉత్పాదకత పెరుగుతుందని ట్విట్టర్ బాస్ చెప్పుకొచ్చారు. పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించడం ట్విట్టర్‌లో సైట్ అవుటేజెస్ ఏర్పడేందుకు దారితీస్తుందా అని ప్రశ్నించగా సైట్ బ్రేక్‌డౌన్స్ జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. సైట్స్ కుప్పకూలడం అసాధారణమేమీకాదని, ఇన్‌స్టాగ్రాం ఇటీవల క్రాష్ అయిందని గుర్తుచేశారు. ఇన్‌స్టాగ్రాం అవుటేజ్‌ను యూజర్లు ట్విట్టర్‌లో రిపోర్ట్ చేశారని మస్క్ చెప్పుకొచ్చారు.

# 30 మంది మైనర్లను బలిగొన్న మానవమృగానికి.. జీవిత ఖైదు



ఢిల్లీ: అభం శుభం తెలియని పసిపిల్లల్ని కిడ్నాప్ చేసి, లైంగికదాడికి పాల్పడి ప్రాణాలు తీసిన మానవ మృగానికి గురువారం కోర్టు శిక్ష విధించింది.దోషి రవీంద్రకుమార్‌కు జీవిత ఖైదు విధిస్తూ ఢిల్లీలోని రోహిణి కోర్టు( తీర్పునిచ్చింది. ఆరేళ్ల చిన్నారిని దారుణంగా హింసించి, హతమార్చిన కేసులో మే 9నే కోర్టు అతడిని దోషిగా తేల్చగా.. తాజాగా శిక్ష ఖరారు చేసింది.రవీంద్రకుమార్ 18 ఏళ్ల వయసులో ఉండగా, 2008లో అతడి కుటుంబం ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఢిల్లీకి వలస వచ్చింది. తండ్రి ప్లంబర్. తల్లి ఇళ్లలో పనిచేసేది. ఢిల్లీ(ఆవశ్రీష్ట్రతి) వచ్చిన కొద్దిరోజులకు రవీంద్ర డ్రగ్స్‌కు, అశ్లీల దృశ్యాలకు బానిసయ్యాడు. రోజంతా కూలీగా పనిచేసి, రాత్రిపూట డ్రగ్స్ తీసుకునేవాడు. అర్ధరాత్రి నిద్ర లేచి చిన్నపిల్లలను వెదుక్కొంటూ దగ్గర్లోని నిర్మాణ ప్రదేశాలు, మురికివాడలకు వెళ్లేవాడు. దొరికిన పిల్లలను నిర్జన ప్రదేశాలకు తీసుకువెళ్లి లైంగికంగా హింసించాక హతమార్చేవాడు. ఇలా 2008 నుంచి 2015 మధ్య 30 మంది ఉసురు తీశాడు. మృతులంతా 6-12 ఏళ్ల వయసువారే. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు వేర్వేరు ప్రదేశాలను ఈ ఘోరాలకు ఎంచుకునేవాడు.అలా 2014లో ఆరేళ్ల పాపను చంపి, సెప్టిక్ ట్యాంకులో విసిరేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. అతడి దారుణాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో 2015లో ఢిల్లీలోని సుఖ్‌బీర్‌నగర్ ప్రాంతంలో రవీంద్రను అరెస్టు చేశారు. ఈ కేసులో ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం అతడిని దోషిగా తేల్చింది. తాజాగా జీవిత ఖైదు విధించింది. అయితే దాదాపు 30 మంది చిన్నారులపై అకృత్యాలు, హత్యలకు పాల్పడినట్లు రవీంద్రపై అభియోగాలుండగా.. ప్రస్తుతానికి మూడు కేసుల్లో మాత్రమే విచారణ జరిగింది. మిగతావాటిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మరోసారి 500కి పైనే కొత్త కేసులు.. ఐదు మరణాలు



దేశంలో మరోసారి 500కి పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత 24 గంటల వ్యవధిలో 1,23,395 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 535 కొత్త కేసులు బయటపడ్డాయి. తాజా కేసులతో కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,49,88,426కి చేరింది.ప్రస్తుతం దేశంలో 6,168 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. మహమ్మారి నుంచి ఇప్పటి వరకు 4,44,50,404 మంది కోలుకున్నారు. ఇక 24 గంటల వ్యవధిలో కొవిడ్ కారణంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,31,854కి ఎగబాకింది.ఇక ఇప్పటి వరకు నమోదైన పాజిటివ్ కేసుల్లో 0.01 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. రికవరీ రేటు 98.80 శాతం కాగా, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 220.66 కోట్ల (220,66,02,872) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది

# అమూల్ వర్సెస్ అవిన్.. అమిత్ షా జోక్యాన్ని కోరిన సీఎం స్టాలిన్



చెన్నై: గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థ.. తమిళనాడుకు చెందిన అవిన్ డైయిరీ సంస్థ నుంచి పాలను సేకరిస్తున్నది. అయితే రాష్ట్రానికి చెందిన అవిన్ నుంచి పాలను ప్రొక్యూర్‌చేయడం ఆపేయాలని అమూల్ సంస్థను సీఎం స్టాలిన్ కోరారు. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ట్విట్టర్‌లో ఇవాళ స్టాలిన్ దానికి సంబంధించిన ఓ పోస్టు చేశారు.కైరా జిల్లా సహకార పాల ఉత్పత్తుల సంఘం(అమూల్) తమ వద్ద ఉన్న మల్టీ స్టేట్ లైసెన్స్‌తో కృష్ణగిరి జిల్లాలో ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిందని, అయితే దాని వల్ల కృష్ణగిరి, ధర్మపురి, వెల్లోర్, రాణిపేట, తిరుపత్తూర్, కంచీపురం, తిరువల్లూరు జిల్లాల్లో రైతుల నుంచి, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల నుంచి పాలను ప్రొక్యూర్ చేస్తున్నారని, ఆ ప్రక్రియను ఆపేయాలని సీఎం స్టాలిన్ తన లేఖలో మంత్రి అమిత్ షాను కోరారు.ఒక సహకారం సంఘంపై మరో సహకార సంఘం ఆధారపడరాదు అని, ఇండియాలో ఉన్న ఆ విధానాన్ని పాటించాలని అమూల్ సంస్థను స్టాలిన్ కోరారు. అక్రమ రీతిలో పాలను ప్రొక్యూర్ చేయడం వల్ల అది ఆపరేషన్ వైట్ ఫ్లడ్ స్ఫూర్తికి విగాతం కలిగించినట్లు అవుతుందని అన్నారు. అవిన్ డెయిరీ సంస్థకు పాలను సరఫరా చేసేవారిపై అమూల్ ఆధారపడడం వల్ల అది సహకార స్ఫూర్తిని దెబ్బతీస్తుందని స్టాలిన్ తెలిపారు.అమూల్ అనుసరిస్తున్న విధానాల వల్ల పాలు సేకరిస్తున్న సహకార సంఘాల్లో పోటీతత్వం అనారోగ్యకరంగా మారుతుందని స్టాలిన్ తెలిపారు. తక్షణమే అమూల్ సంస్థ పాల సేకరణ నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని సీఎం స్టాలిన్ తన లేఖలో అమిత్ షాను కోరారు.

# క'న్నీటి' కష్టాలు.. మురికి నీళ్లకోసం ప్రాణాలు పణంగా పెట్టి..!



నాసిక్: దేశం అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే.. ఇంకా ఎన్నో పల్లెలు గుక్క నీరు లేక అలమటిస్తున్నాయి. అక్కడి ప్రజలు బిందెడు నీళ్ల కోసం కొన్ని గంటల పాటు కిలోమీటర్ల మేర నడుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్దా అందరూ ఎన్నో అడుగుల లోతున్న బావిలోకి దిగి నీటిని సేకరించాల్సిన దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. అంతకష్టపడితే వారినోటికాడికి చేరేది మురికి నీరే. ప్రస్తుతం ఓ మహిళ నీటికోసం చేస్తోన్న భగీరథ ప్రయత్నం ఆన్‌లైన్‌లో చక్కర్లుకొడుతోంది.మహారాష్ట్రలో నాసిక్‌లోని కోషింపాడా గ్రామ ప్రజలపై వేసవి ఎఫెక్ట్ పడింది. దాంతో వారు తీవ్రస్థాయిలో నీటి కొరత ఎదుర్కొంటున్నారు. వారంతా నీటికోసం ఒక బావిమీద ఆధారపడ్డారు. అక్కడకు చేరుకోవడానికి కిలోమీటరు దూరం నడవాల్సిందే. ఉపాధి పనులు వదులుకొని కొన్ని గంటలు నీటి సేకరణకు వెచ్చిస్తున్నారు. ఒక బిందె నింపుకోవడానికి వారంతా ఆ స్థాయిలో ప్రయాసపడాల్సి వస్తోంది. అంతా చూస్తే.. ఆ బావిలో ఉండేది రంగుమారిపోయిన అరకొర నీళ్లు. ఆ చుక్క నీరు కూడా దొరకదేమోనని కొందరు మహిళలు ప్రాణాలు పణంగా పెట్టి.. లోపలికి దిగి, వాటిని సేకరిస్తున్నారు. అలా దిగే క్రమంలో అడుగు జారితే ప్రాణాల మీద ఆశ వదులుకోవాల్సిందే. కోషింపాడా గ్రామానికి చెందిన ఈ కన్నీటి కష్టాలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.మహారాష్ట్రలోని నాసిక్, రాయ్‌గఢ్, ఔరంగాబాద్ జిల్లాల ప్రజలు కనీస అవసరాలకు నీరు లేక అల్లాడుతున్నారు. వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, వర్షాభావం ఈ నీటిఎద్దడి(చిజీబివతీ అతీతిబతిబ)కి కారణమని నిపుణులు వెల్లడించారు. ఈ పరిస్థితిపై మహారాష్ట్ర మంత్రి విజయ్‌కుమార్ క్రిష్ణారావు గవిట్ స్పందించారు. '2024 నాటికి జల్‌జీవన్ మిషన్ కింద ప్రతిగ్రామానికి నీటిని అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు ప్రారంభించాం'అని చెప్పారు.


# కేరళ లాటరీ డ్రా.. రూ.12 కోట్లు గెలుచుకున్న అజ్ఞాత వ్యక్తి

కేరళ కు చెందిన ఓ వ్యక్తికి లాటరీ ద్వారా అదృష్టం వరించింది. కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ అమ్మిన టికెట్‌ను కొనుగోలు చేసిన వ్యక్తి మొదటి బహుమతి కింద రూ.12 కోట్లు గెలుచుకున్నాడు.సాధారణంగా కేరళలో ఓనం, విషు, క్రిస్మస్ వంటి ప్రత్యేక పండుగల సమయాల్లో కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ బంపర్ లాటరీ టికెట్‌లు జారీ చేస్తుంది. ఇందులో భాగంగానే ఇటీవల విషు పండుగ సందర్భంగా విషు బంపర్ లాటరీ పేరుతో తిరువనంతపురం జిల్లాలో ఈ టికెట్లను కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ అమ్మింది. ఈ లాటరీలో మొదటి విజేతకు రూ.12 కోట్లు, రెండో విజేతకు రూ.కోటి, మూడో విజేతకు రూ.10 లక్షలు లాటరీ కింద గెలుచుకోనున్నారు.ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం విషు బంపర్ లాటరీడ్రా తీశారు. ఇందులో మలప్పురం జిల్లా తిరూర్‌లోని ఎం 5087 ఏజెన్సీకి చెందిన ఆదర్శ్ అనే వ్యక్తి విక్రయించిన వీఈ 475588 టికెట్ లాటరీలో మొదటి బహుమతి కింద విన్నయింది. ఆ టికెట్ కొనుగోలు చేసింది ఎవరన్నది ఇంకా తెలియలేదు. అయితే గెలుచుకున్న మొత్తంలో 10% ఏజెన్సీ కమిషన్, 30% ఇతర పన్నులు మినహాయించకుని మిగిలిన మొత్తం రూ.7.20 కోట్లు అతడు అందుకోనున్నాడు.ఇక ఇదే డ్రాలో మరో ఆరుగురికి రెండో బహుమతి లభించింది. వీఏ 513003, వీబీ 678985, వీసీ 743934, వీడీ 175757, వీఈ 797565, వీజీ 642218 లాటరీ నంబర్లు రెండో బహుమతి గెలుచుకున్నాయి. వీరికి ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున అందజేస్తారు. ఇక వీఏ 214064, వీబీ 770679, వీసీ 584088, వీడీ 265117, వీఈ 244099, వీజీ 412997 టికెట్లకు మూడో బహుమతి లభించింది. వీరికి ఒక్కొక్కరికి రూ.10లక్షలు అందుకోనున్నారు.



# అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లక్ష్యంగా చైనా హ్యాకింగ్ అస్త్రం!

బోస్టన్: ప్రభుత్వ మద్దతు ఉన్న చైనా హ్యాకర్లు అమెరికా కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నారని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఆరోపించింది.భవిష్యత్తులో సంక్షోభ సమయాల్లో దీన్ని అస్త్రంగా వాడుకొని అమెరికా, ఆసియా మధ్య కీలక కమ్యూనికేషన్‌లకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని తెలిపింది.గువామ్‌లో ఉన్న అమెరికా మిలిటరీ స్థావరానికి చెందిన వెబ్‌సైట్ సహా పలు కీలక సైట్లు చైనా హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్న వాటిలో ఉన్నాయని మైక్రోసాఫ్ట్ తెలిపింది. ఈ హ్యాకర్లను టెక్ దిగ్గజం 'వోల్ట్ టైఫూన్'గా పేర్కొంది. వీరు 2021 మధ్య నుంచి యాక్టివ్‌గా ఉన్నట్లు వెల్లడించింది. కమ్యూనికేషన్స్, తయారీ, యుటిలిటీ, రవాణా, నిర్మాణం, మేరీటైమ్, విద్య, ఐటీ రంగాల్లోని సంస్థలపై హ్యాకర్లు దాడి చేసే అవకాశం ఉందని పేర్కొంది.మరోవైపు ఇదే విషయంపై అమెరికా జాతీయ భద్రతా ఏజెన్సీ, ఎఫ్‌బీఐ, సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ సహా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, బ్రిటన్‌లోని సంబంధిత సంస్థలు సైతం సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇటీవల హ్యాకర్ల కార్యకలాపాలకు సంబంధించిన సాంకేతిక వివరాలను వెల్లడించాయి.బహుశా హ్యాకింగ్‌కు సంబంధించి కీలక అప్‌డేట్‌ను కనుగొని ఉంటారని గూగుల్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణుడొకరు తెలిపారు. సాధారణంగా ఇలాంటి హ్యాకింగ్ ఉత్తర కొరియా, ఇరాన్, రష్యా నుంచి జరుగుతుంటుందని పేర్కొన్నారు. చైనా నుంచి చాలా అరుదుగా ఇలాంటి కార్యకలాపాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ప్రకటనకు చాలా ప్రాధాన్యం ఉందని వివరించారు.అమెరికా, చైనా మధ్య సంబంధాలు గతకొన్నేళ్లుగా క్షీణించిన విషయం తెలిసిందే. గతకొన్ని నెలలో అవి మరింత దిగజారాయి. అప్పటి అమెరికా స్పీకర్ నాన్సీ పెలోసీ.. తైవాన్‌లో పర్యటించిన తర్వాత విభేదాలు మరింత ముదిరాయి. మరోవైపు ఈ ఏడాది ఆరంభంలో తమ గగనతలంలోకి ప్రవేశించిన చైనా గూఢచార బెలూన్‌ను అమెరికా కూల్చివేసిన విషయం తెలిసిందే.



# పట్టాలు తప్పిన గూడ్స్.. విశాఖ-భువనేశ్వర్ రూట్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం



పలాస, బ్రహ్మపుర: ఒడిశాలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో విశాఖ-భువనేశ్వర్ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఒడిశాలోని ఛత్రపూర్-గంజాం రైల్వేస్టేషన్ల మధ్య గూడ్స్ రైలు ఇంజిన్ పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు.తూర్పు కోస్తా రైల్వే పరిధిలోని ఖుర్దా డివిజన్ సిబ్బంది పునరుద్ధరణ పనులు చేపట్టారు.గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో శ్రీకాకుళం రోడ్, పలాస, సోంపేట, ఇచ్ఛాపురంతో పాటు ఒడిశాలోని బ్రహ్మపుర, ఛత్రపూర్ స్టేషన్లలో పలు రైళ్లను నిలిపేశారు. సుమారు 2 గంటలుగా రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తిచేస్తున్నామని అధికారులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

నెల్లూరు ఉమ్మడి నెల్లూరు జిల్లా మనుబోలు జాతీయ రహదారిపై బద్దెవోలు క్రాస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగివున్న కంటైనర్ ను వెనుక వైపు నుండి ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ముగ్గురు దుర్మరణం చెందారు.. మృతి చెందిన వారిలో కారు డ్రైవరు, యువతి ,నాలుగేళ్ల బాలుడు ఉన్నారు... గాయపడ్డ మరో నలుగురిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు... అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది...మృతులు కొడవలూరు మండలం దామెరగుంట నుండి చెన్నైకు హాస్పిటల్ కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది... ప్రమాదంలో మృతిచెందిన వారు యువతిని మెర్సి(15 ), సనత్ తేజ్,(5)రామారావు( 35) గా గుర్తించారు... ప్రమాద సమయంలో కారులో మొత్తం ఎనిమిది మంది ప్రయాణం చేస్తున్నారు... క్షతగాత్రులను కోవూరు మండలం పడుగుపాడు వీఆర్వో నాగేశ్వరరావు కుటుంబ సభ్యులుగా గుర్తించారు... ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కంటైనర్ కింద కారు ఇరుక్కుపోవడంతో క్రేన్ ఉపయోగించి మృతదేహాలను వెలికి తీశారు... పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు....

## వ్యక్తి అనుమానస్పద మృతి

అన్నమయ్య అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం దేశెట్టిపల్లి గ్రామానికి చెందిన మర్రి కిష్టయ్య(47) సాయంకాలం ఐదు గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. రాత్రి 10 గంటలు దాటిన భర్త కిష్టయ్య ఇంటికి రాకపోవడంతో భార్య సుకన్య చాలాసార్లు ఫోన్ చేసింది. ఫోన్ లిఫ్ట్ చేయలేదు తెల్లవారేసరికి గ్రామం పక్కనే ఉన్న మామిడి తోటలో శవమై తేలాడు. మామిడి తోటలో మామిడికాయలుకు వెళ్లడంతో తోట యజమానులు కొట్టి చంపారని బంధువులు ఆరోపిస్తున్నారు. లేక ఇంకేమైనా కుట్ర కోణాలు ఉన్నాయా తెలియాల్సి ఉంది. కిష్టయ్య మృతి చెందడంతో నలుగురు పిల్లలు భార్య వీధిన పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి డాగ్ స్క్వాడ్ ను తెప్పించారు.

## పాల ట్యాంకర్ పేలి ఒకరి మృతి

అన్నమయ్యఅన్నమ్మయ్య జిల్లా రాయచోటి వరిగ క్రాస్ వద్ద గల విజయ పాల సీతలీకరణ కేంద్రంలో పాలు నిల్వ చేసే ట్యాంకర్ పేలి వ్యక్తి మృతి చెందాడు. మరొకరికి గాయాలు అయ్యాయి. మృతుడు జోగేంద్ర సింగ్ (32) మెహందీ పూర్, హర్యానా కి చెందిన టెక్నీషియన్ గా గుర్తించారు. క్షత గాత్రుడు నాగరాజు (45) చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్యాంకర్లో నెలకొన్న శీతలీకరణ సమస్యను పరిష్కరించాడానికి మృతుడు హర్యానా నుండి వచ్చినట్లు సమాచారం. రిపేరు చేసే సమయంలో ట్యాంకర్ లో గ్యాస్ ఒత్తిడి ఎక్కువ కావడం తో ట్యాంకర్ పేలిపోయింది. ట్యాంకర్ లోని మృతదేహాన్ని అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం అందిన పోలీసులు వెంటనే సంఘటనా స్థలాన్ని చేరుకొని జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసారు.

# వారసులొస్తున్నారు...

విజయవాడ, మే 25,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వారసులు రెడీ అవుతున్నారు. ఇందులో మొదటి వరుసలో నిలిచారు మచిలీపట్టణం శాసనసభ్యుడు పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టుఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పేర్ని నానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి దఫాలోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత నుంచి పేర్ని నాని పేరు మారుమోగిపోయింది. ప్రభుత్వంపై వచ్చే విమర్శలకు కౌంటర్ ఇవ్వడంతో ఆయనతో ప్రత్యేక స్టైల్. ముఖ్యంగా పవన్ కల్యాణ్ చేసే ఆరోపణలకు వైసీపీ నుంచి మొదట కౌంటర్ ఇచ్చేది ఈయన. ఇలా ప్రతిపక్షాలపై ఒంటికాలిపై లేచే నానికి జగన్ వద్ద మంచి పేరు వచ్చింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నానితోపాటుగా పేర్ని నాని ద్వయం నడిచింది. మంత్రివర్గంలో స్థానం పోయినప్పటికీ విపక్షాలపై విమర్శ ఘాటు మాత్రం తగ్గించలేదు పేర్ని నాని. సీరియస్ ఇష్యూలో కూడా కాస్త వ్యంగ్యం జోడించి ఆయన చేసే విమర్శలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి. మంత్రివర్గంలో స్థానం కోల్పోయిన తర్వాత తర్వాత ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. 2024 ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని.. తన వారసుడికి టికెట్ ఇవ్వాలని జగన్ వద్ద ప్రస్తావించారు. మొదట్లో వారసుల ఎంట్రీకి నో చెప్పిన జగన్ తర్వాత ఓకే చెప్పినట్టు పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. వారసుల ఎంట్రీపై వైసీపీ అధికారికంగా ఎలాంటి స్టేట్మెంట్ ఇవ్వకపోయినా నేతల మాత్రం తమ పని తాము చేసుకుని వెళ్లిపోతున్నారు. ఆ వరుసలో పేర్ని నాని ముందు ఉన్నారు. వారసుడి ఎంట్రీపై క్లారిటీ ఇచ్చేలా ఆయన మొన్న ఓ ప్రకటన చేశారు. సీఎం జగన్ సాక్షిగా రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లుగా జనాలకు చెప్పేశారు. జగన్‌తో మరో సభలో పాల్గొంటానో లేదో కూడా తెలియదని కామెంట్ చేశారు. నాని కుమారుడు పేర్ని కిట్టు కూడా ఇప్పటికే రాజకీయాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించారని అంటున్నారు. రాజకీయాల్లో ఎలా నడుచుకోవాలనే దాని పై కుమారుడికి తండ్రి పేర్ని నాని ఓనమాలు కూడా దిద్దించటంతో పాటుగా, దూకుడుగా వెళ్లేందుకు అవసరమైన సలహాలు అందిచారట. ఇప్పటికే పేర్ని నాని పార్టీ పరంగా నిర్వహించే కార్యక్రమాలు, సమావేశాలకు కూడా కుమారుడిని పంపిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించిన సమయంలో కూడా పేర్ని నాని బయటే ఉండి తన కుమారుడిని లోపలికి పంపటం చర్చనీయాశంగా మారింది. అప్పుడే మీ నాన్న నీకు అన్ని బాధ్యతలను అప్పగించేస్తున్నారా అంటూ పార్టీ నేతలు సైతం పేర్ని కిట్టుతో నవ్వుతూ వ్యాఖ్యలు చేస్తున్నారని చెబుతున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారసుడికి బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రిగా కూడా పేర్ని నానికి పేరు వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున పేర్ని నాని పని చేశారు. అప్పుడు వైఎస్ఆర్‌తో ఆ తరువాత ముఖ్యమంత్రిగా పని చేసిన కిరణ్ కుమార్ రెడ్డితో, ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి హాయాంలో నాని కీలకంగా వ్యవహరించారు. బందరు పోర్ట్ వ్యవహారం రాజకీయ దుమారాన్ని రాజేయటం, దానికి కౌంటర్ ఇచ్చే క్రమంలో పేర్ని నాని వార్తల్లో నిలిచారు.

# వైసీపీ, బీజేపీ ఆర్థిక బంధం...



విజయవాడ, మే 25, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన లోటు భర్తీ నిధులను కేంద్రం విడుదల చేసింది. దాదాపుగా రూ. పది వేల కోట్లకుపైగా నిధులను విడుదల చేసింది. ఇది ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి ఎంతగానో ఉపయోగపడుంది. సమస్యల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగపడతాయి. ఈ ఏడాది మీట నొక్కాల్సిన పథకాలు.. రైతు భరోసా, అమ్మఒడి వంటి వాటికి ఆ నిధులు సరిపోతాయి. అంతేనా.. ప్రతీ వారం రూ. రెండు వేల కోట్లు అప్పులకు కేంద్రం పర్మిషన్ ఇస్తోంది. దీంతో ఏపీ ప్రభుత్వం.. బటన్ నొక్కే కష్టాలు తీరిపోయినట్లేనని..వైసీపీకి బీజేపీకి ఇంత కంటే గొప్ప సాయం ఎలా చేయగలదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో లోటును భర్తీ చేయాలని విభజన చట్టంలో ఉంది. ఆ మేరకు .. లోటు భర్తీ కోసం చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసిందో లెక్కేలేదు. చివరికి విసుగొచ్చేసి ప్రభుత్వం నుంచి బయటకు వచ్చింది. కానీ ఇవ్వలేదు. ఇప్పుడు జగన్ రెడ్డి సర్కార్ కు ఆ నిధులన్నీ ఇస్తోంది. దాదాపుగా రూ. పది వేల కోట్లకుపైగా లోటు భర్తీ నిధులు రాష్ట్రానికి ఇచ్చినట్లుగా తెలుస్తోంది. దీంతో ఏపీ ప్రభుత్వం పండగ చేసుకోనుంది. కేంద్ర – రాష్ట్రాల మధ్య రాజ్యాంగపరమైన సంబంధాలు ఉంటాయి. వాటికి రాజకీయాలతో సంబంధం లేదు. చట్ట ప్రకారం రాష్ట్రాలకు కేటాయించాల్సిన నిధులు రాజ్యాంగపరంగా ఉంటాయి. ఆ ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిందే. విభజన చట్టంలో భాగంగా కేంద్రం లోటు భర్తీ చేయాల్సి ఉంది. ఆ మేరకు లోటు భర్తీని కేంద్రం చేసింది. ఏపీకి రూ. పది వేల కోట్లకుపైగా నిధుల్ని ఇచ్చింది. కానీ చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఇవ్వకుండా ఇప్పుడెందుకు ఇస్తున్నారన్నది అసలు రాజకీయవర్గాలకు వచ్చిన డౌట్ ఇటీవల జనసేన అధినేత పవన్ కల్యాణ్.. వైసీపీ విముక్త ఏపీ కోసం బీజేపీని కలుపుకుంటామని ప్రకటించారు. అంతే కాదు బీజేపీ కలిసి వస్తుందని కూడా ప్రకటించేశారు. కానీ టీడీపీ మాత్రం ముందు వైసీపీకి.. బీజేపీకి దూరమని ప్రజలు అనుకోవాలన్నారు. అందు కోసం అడ్డగోలుగా అప్పులు ఇవ్వడం మానుకోవాలని .. సహకరించడం ఆపేయాలన్నారు. కానీ అనూహ్యంగా గత ప్రభుత్వంలో ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వడంతో ఇప్పుడు వైసీపీకి..బీజేపీ మరింత దగ్గరన్న వాదన వినిపించడానికి ఎక్కువ అవకాశం ఏర్పడింది. అయితే భారతీయ జనతా పార్టీకి రాష్ట్రం ముఖ్యమని..ఎవరు అధికారంలో ఉన్నారన్నది కాదని ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టం చేశారు. గత తొమ్మిది సంవత్సరాల్లో ఏపీ ప్రయోజనాల కోసం దాదాపు 3 లక్షల కోట్లు బిజెపి నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇచ్చిందని గుర్తు చేశారు. రాజకీయాల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపదని తాజాగా ఇచ్చిన నిధుల ద్వారా స్పష్టమయిందని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అంటున్నారు. రాష్ట్రానికి ఇచ్చిన నిధుల పట్ల రాజకీయం చేయడం రాష్ట్ర ప్రయోజనాలకు ద్రోహం చేయడమేనని ఏపీ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. నిధులు ఇవ్వడం లేదని ఇంత కాలం నిందలు వేశారని.. ఇప్పుడు ఇచ్చారని అనడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బీజేపీ నేతలు ఎలా సమర్థించుకున్నా.. ప్రస్తుతం అటు ఆర్థికంగా.. ఇటు కేసుల పరంగా జరుగుతున్న పరిణామాలు చూస్తే.. బీజేపీకి వైసీపీకి దగ్గరే అన్న భావన బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇతర పార్టీలు ప్రయత్నిస్తాయి. మరి ..బీజేపీని కలుపుకోవాలనుకుంటున్న పవన్ కల్యాణ్ ప్రస్తుత పరిస్థితులపై ఎలా స్పందిస్తారో ?

# బెజవాడపై వైఎస్సార్సీపీ కొత్త వ్యూహం..



విజయవాడ, మే 25,రాష్ట్రంలో అన్ని పార్లమెంటు నియోజక వర్గాల్లో పాగా వేయాలన్న వైసీపీ ఆశలు బెజవాడలో మాత్రం నెరవేరలేదు. సామాజిక సమీకరణలు, కుల ప్రభావంతో కొనసాగుతున్న సరళికి గండి కొట్టాలని వైసీపీ భావిస్తోంది.బెజవాడ పార్లమెంటు నియోజక వర్గంపై వైసీపీ జెండా ఎగురవేయాలని భావిస్తోన్న వైసీపీ కొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. వరుసగా రెండుసార్లు బెజవాడలో వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలవ్వడంతో ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా పార్టీ జెండాను బెజవాడ వీధుల్లో రెపరెపలాడించాలని వైసీపీ భావిస్తోంది.విజయవాడలో గత నలభై ఏళ్లలో ఎంపీలుగా గెలిచిన అభ్యర్థులంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ అంశాన్నే ప్రధానాస్త్రంగా చేసుకోవాలని వైసీపీ భావిస్తోంది. ఉమ్మడి కృష్ణా రాజకీయాల్లో తిరుగులేని ప్రభావాన్ని చూపించిన కమ్మ సామాజిక వర్గానికి చెక్ పెట్టడానికి బీసీ అభ్యర్దిని బరిలో దించాలనే ఆలోచన కూడా ఆ పార్టీలో ఉన్నట్టు తెలుస్తోంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వత తొలిసారి జరిగిన ఎన్నికల్లో బెజవాడ నుంచి హరిశ్చంద్ర చటోపాధ్యాయ ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆ తర్వాత 1957 నుంచి 80వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తూ వచ్చారు. 1984లో టీడీపీ తరపున వడ్డే శోభనాద్రీశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచి నలభై ఏళ్లుగా బెజవాడలో కమ్మ సామాజిక వర్గం తప్ప మరో వర్గానికి చెందిన అభ్యర్థికి అవకాశం లేకుండా పోయింది.1984 నుంచి బెజవాడ పార్లమెంటు అభ్యర్థి అంటే కేవలం ఓ సామాజిక వర్గానికి చెందిన వారికే అవకాశం ఉంటుందనే భావన ప్రజల్లో స్థిరపడిపోయింది. పార్టీలు ఏవైనా కేవలం కమ్మ అభ్యర్థులను మాత్రమే బరిలో దింపడానికి మొగ్గు చూపాయి. జనాభా పరంగా, ఓట్ల పరంగా అన్ని కులాలకు చెందిన వారు విజయవాడ పార్లమెంటు పరిధిలో ఉన్నా ఆర్థికంగా పుష్కలంగా వనరులు ఉండటంతో పాటు, వ్యవసాయ రంగంలోను ఆధిపత్యం కలిగి ఉండటంతో పార్టీలన్ని ఆ కులానికే ప్రాధాన్యత ఇస్తూ వచ్చాయి.టీడీపీ ఆవిర్భావం తర్వాత ఈ భావన మరింత బలపడింది. కృష్ణా,గుంటూరు జిల్లాల్లో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారిని పార్లమెంటు సభ్యులుగా ఎంపిక చేయడం అన్ని రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిపోయింది. 1980లో ఎంపీగా చెన్నుపాటి విద్య గెలిచారు. గోరా కుమార్తెగా గుర్తింపుతో పాటు, మెట్టినింటి గుర్తింపు కూడా ఆమెకు కలిసొచ్చాయి. ఆ తర్వాత వడ్డే శోభనాద్రీశ్వరరావు రెండు సార్లు టీడీపీ తరపున ఎంపీగా గెలిచారు. 1996,98లో పర్వతనేని ఉపేంద్ర రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 99లో గద్దె రామ్మోహన్, 2004,2009లో లగడపాటి రాజగోపాల్, 2014,19లో కేశినేని నానిలు ఎంపీలుగా గెలిచారు.బెజవాడ నుంచి ఎంపీలుగా గెలిచిన అభ్యర్థులు, పార్టీలు మారినా వారి సామాజిక వర్గాలకు మారకపోవడంపై వైసీపీ ఇప్పుడు దృష్టి పెట్టింది. 2014లో వైసీపీతరపున పారిశ్రామికవేత్త కోనేరు రాజేంద్రప్రసాద్ పోటీ చేశారు. 2019లో సినీ నిర్మా?త పొట్లూరి వరప్రసాద్ పోటీ చేశారు. 2019లో కేశినేని నాని 8726ఓట్ల తేడాతో గెలుపొందారు. వైసీపీ విజయవాడ నుంచి ఎంపీ అభ్యర్థులుగా కమ్మ వర్గానికి చెందిన అభ్యర్థులను పోటీలో నిలిపినా ఫలితం లేకపోవడంతో ఈసారి ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులను బరిలో దింపేందుకు సిద్ధమవుతోంది.విజయవాడ పార్లమెంటు అభ్యర్థిగా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ఎందుకు అవకాశం ఇవ్వాలనే యోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని కలిసొస్తే ఆర్థికంగా పుష్కలమైన వనరులు ఉన్న బలమైన బీసీ అభ్యర్థిని విజయవాడ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినా ఆశ్చర్యం లేదంటున్నారు. గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గంలో కూడా ఇదే రకమైన పరిస్థితి ఉండేది.1989వరకు అక్కడ కేవలం కమ్మ అభ్యర్థులు మాత్రమే ఎంపీ అభ్యర్థులుగా ఉండేవారు. 1991లో కేపీ రెడ్డయ్యను టీడీపీ బరిలోకి దింపింది. ఆ తర్వాత బందరు పార్లమెంటు కాస్త బీసీ కోటాలోకి వెళ్లిపోయింది. ప్రస్తుతం విజయవాడలో కమ్మ సామాజిక వర్గ ఆధిపత్యానికి గండికొట్టడానికి, ఇతర కులాలను తమ వైపు ఆకర్షించడానికి వైసీపీ ఇదే ఫార్ములా అమలు చేస్తుందని చెబుతున్నారు. వైసీపీ తరపున ఎంపీగా ఎంట్రీ ఇచ్చే బీసీ అభ్యర్థి ఎవరనే సస్పెన్స్ మాత్రం కొనసాగుతోంది.

## ఆర్ ఫైవ్ జోన్‌లో లేఅవుట్లు రెడీ..

గుంటూరు, మే 25, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి రాజధాని ప్రాంతంలో పేదల ఇళ్ళ పట్టాల పంపిణీ సాకారం కానుంది. కోర్టు కేసులు కొలిక్కి రావటం, అమరావతి రైతుల వ్యతిరేకత మధ్య ఆర్ 5 జోన్ లో ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి ఈ నెల 26వ తేదీన లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన 50 వేల మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను ప్రభుత్వం ఇవ్వనుంది. అమరావతి పరిధిలోని పలు గ్రామాల పరిధిలో సుమారు 1402.58 ఎకరాల్లో 25 లే అవుట్లు వేసి అభివృద్ధి పనులు చేపట్టారు. కొన్ని లే అవుట్ లలో అభివృద్ధి ప్రక్రియ పూర్తి అయ్యింది. సరిహద్దు రాళ్లు వేయటమే కాకుండా వాటి పై నెంబరింగ్ ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. ఆ యా లే అవుట్ల దగ్గర లే అవుట్ మ్యాప్ లను కూడా ప్రదర్శనకు పెట్టారు.మరోవైపు వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర భారీ బహిరంగ సభకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సభకు 50 వేల మంది లబ్దిదారులు, వారి కుటుంబ సభ్యులు కలిపి మొత్తంగా సుమారు రెండు లక్షల మంది వస్తారని అధికార యంత్రాంగం అంచనా వేస్తోంది. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తుగా లే అవుట్ లలోనే సభ ఏర్పాటు చేయాలని భావించినా?గ్రామాల రహదారులు ఇరుకుగా ఉండటంతో సీడ్ యాక్సిస్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని సభకు ఎంపిక చేశారు. ఆ పక్కన వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా లాంఛనంగా పట్టాల పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత లబ్దిదారులకు షెడ్యూల్ తేదీలు ఖరారు చేసి వాటి ప్రకారం పట్టాలు అందజేస్తారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగించనున్నారు. మొత్తం లే అవుట్ స్థలంలో 38 శాతం మాత్రమే ప్లాంటింగ్ చేశారు. మిగిలిన భూమిలో అంతర్గత రోడ్ల కోసం ఎక్కువ స్థలం కేటాయించారు. అప్రోచ్, అంతర్గత రోడ్లకు 36 శాతం భూమిని కేటాయించారు. మొత్తం ల్యాండ్లో 10 శాతం ఓపెన్ స్పేస్ గానూ, మిగిలిన భూమిని పార్కింగ్, యుటిలిటీ కోసం కేటాయించారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాల తయారీ కసరత్తు కూడా దాదాపుగా పూర్తి అయ్యింది. ఆన్ లైన్ చేయటం, లబ్దిదారుల మ్యాపింగ్ కూడా కంప్లీట్ అయ్యింది. ఎల్లుండి పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఘనంగా చేపట్టనుంది.

## ఎమ్మెల్యే వస్తున్నాడని గ్రామం ఖాళీ...

తిరుపతి, మే 25, గడప గడపకూ మన ప్రభుత్వం పేరుతో వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లోకి వెళ్తున్న సమయంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగేళ్లుగా సమస్యలు పరిష్కరించకపోగా..ఎవరైనా గ్రామం నుంచి వెళ్తే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా అని చాలా గ్రామాల్లో నేతలు .. ఎమ్మెల్యేలు వచ్చినప్పుడు గ్రామాల్లో ఇళ్లకు తాళాలేసి వెళ్లిపోతున్నారు. తాజాగా పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఇలాంటి అనుభవమే ఎదురైంది. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం శాసన సభ్యుడు ఎంఎస్ బాబుకుకు చేదు పూతలపట్టు మండలం పేట అగ్రహారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు వెళ్లాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు. విషయం తెలిసిన గ్రామస్తులు ఇళ్లకు తాళాలేసి వెళ్లిపోయారు. అధికారులు, వాలంటీర్లు, మందీ మార్బాలంతో వెళ్లిన ఎమ్మెల్యేకు గ్రామంలో జనం కనిపించకపోవడంతో షాక్ కు గురయ్యారు. దీంతో బయటకు వెళ్లలేని ముసలి వాళ్లకు నవరత్నాల పాంప్లెట్లు ఇచ్చి. ..వచ్చే ఎన్నికల్లో మళ్లీ తనకే ఓటేయాలని కోరారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు ఇలాంటి పరిస్థితి ఎదురు కావడం ఇదే మొదటి సారి కాదు. గత వారం క్రితం పూతలపట్టు మండలంలో నిర్వహించిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంకు అమ్మగారిపల్లెలోని ప్రజలు ఎమ్మెల్యేను తమ గ్రామంలోకి రావొద్దని అడ్డుకోవడంతో పాటుగా ఎమ్మెల్యేను నిలదీశారు.. గత నాలుగేళ్ళుగా ఎన్నడూ తన గ్రామంను పట్టించుకోకుండా ఎన్నికల తరుణంలో తమ గ్రామానికి రావడంపై మండిపడ్డారు.. తమ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు సైతం చేపట్టలేదని, కనీసం తమ గ్రామ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం వచ్చినా పట్టించుకోని ఎమ్మెల్యే, తమ గ్రామాల్లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంకు హాజరు కావడం విడ్డూరంగా ఉందన్నారు.. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబుపై ప్రజలు ఇలా వరుసగా ఆగ్రహం వ్యక్తం చేస్తూండటంత ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో హాట్ టాపిక్ గా మారింది.. తరచూ ఎంఎస్.బాబును ప్రజలు అడ్డుకోవడంపై జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటుగా,నాయకుకు, కార్యకర్తలు ఆయనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని చెప్పుకుంటున్నారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే పై సిరియస్ అయినట్లు తెలుస్తోంది.. ఎంఎస్.బాబును పిలిపించి మరి అగ్రహం వ్యక్తం చేసినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్ని పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించినట్లుగా చెబుతున్నారు.

## టీడీపీ మ్యానిఫెస్టో రెడీ....

రాజమండ్రి, మే 25, ఎన్నికలకు సమయం చాలానే ఉన్నప్పటికీ.. ముందు జాగ్రత్తగా మేనిఫెస్టోను సిద్ధం చేసుకుంటోంది తెలుగు దేశం పార్టీ. ఈ సంవత్సరం విజయదశమి పండగ రోజున మేనిఫెస్టోను రిలీజ్ చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ప్రీ పోల్స్ వచ్చినా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మేనిఫెస్టోను రూపొందిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నిల్లో టీడీపీకి ఈ మేనిఫెస్టో అత్యంత కీలకంగా మారనుంది. వివిధ వర్గాల ప్రజలను తనవైపుకు తిప్పుకునేలా టీడీపీ మేనిఫెస్టోను రచిస్తోంది. పేదల సంక్షేమం, రైతులు, యువత లక్ష్యంగా మేనిఫెస్టో రూపకల్పన జరుగుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుత ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో లోటుపాట్లపై టీడీపీ పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తోంది. ఎందుకంటే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించాలని భావిస్తోంది. ఇప్పటికే అధికార పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొడుతూ.. అంతకు రెట్టింపు సంక్షేమ హామీని ఇస్తోంది టీడీపీ. తాజాగా రూపుదిద్దుకుంటున్న మేనిఫెస్టో సంక్షేమమే అజెండగా ఉంటుదని తెలుస్తోంది. రైతులు, యువతను లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళ్తున్న టీడీపీ.. మద్దతు కూడగట్టుకునేందుకు రైతుల కోసం పలు పోరాటాలు చేస్తోంది. యువతకు కూడా మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత కల్పిస్తోంది. గతంలో ఎన్నికల ముందు నిరుద్యోగులకు టీడీపీ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని చెల్లించింది. ఈ పథకాన్ని మెరుగుపరచడంతో పాటు పూర్తి స్థాయిలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉంది.పేద వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకునేలా టీడీపీ ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోంది. రాష్ట్రంలోని పేద ప్రజల పరిస్థితి మెరుగయ్యేందుకు ఆర్థిక స్వావలంబన లభించే స్కీమ్‌లకు శ్రీకారం చుట్టనుంది. మహిళలకు కూడా మేనిఫెస్టోలో పెద్దపీట వేస్తున్నారు.

# లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కొంప ముంచిన రనౌట్లు!



లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ విజయానికి ఆకాశ్ మధ్వాల్ ఐదు వికెట్ల ప్రదర్శన ఒక కారణం అయితే..రనౌట్లు మరో కారణం అని చెప్పాలి. సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్‌లో మొత్తంగా మూడు రనౌట్లు నమోదయ్యాయి. ఈ కారణంగానే ఎనిమిదో నంబర్ వరకు బ్యాటర్లు ఉన్న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ (బూఊ) 101 పరుగులకే ఆలౌటైంది. అయితే ఇదంతా లఖ్‌నవూ బ్యాటర్ల స్వయం కృతాపరాధం అనొచ్చు. కీలక సమయంలో వికెట్లు ఇచ్చేయడంతోపాటు.. అనవసర పరుగులకు పోయి రనౌట్లు అయ్యారు. ఆ రనౌట్లు జరిగాయిలా...కామెరూన్ గ్రీన్ బౌలింగ్‌లో (11.5వ ఓవర్) మార్కస్ స్టొయినిస్ డీప్ మికెట్ మీదుగా బంతిని కొట్టాడు. దీపక్ హుడాతో కలిసి మార్కస్ స్టొయినిస్ తొలి పరుగును సునాయాసంగా తీశాడు. రెండో పరుగు కూడా ఈజీగానే వచ్చేది. కానీ, పరుగెత్తే క్రమంలో ఒకరినొకరు ఢీకొనడంతో స్టొయినిస్ నెమ్మదించాడు. అప్పటికే టిమ్ డేవిడ్ కీపర్ వైపు బంతిని విసరగా.. ఇషాన్ కిషన్ అమాంతం వికెట్లను గిరాటేశాడు.స్టొయినిస్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కృష్ణప్ప గౌతమ్ (2) అనవసర పరుగుకు యత్నించి పెవిలియన్‌కు చేరాడు. చావ్లా బౌలింగ్‌లో (12.3వ ఓవర్) గౌతమ్ బ్యాక్‌వర్డ్ పాయింట్ వైపుగా బంతిని కొట్టాడు. అక్కడ గ్రీన్ అద్భుతంగా ఆపాడు. ఇక్కడే చిన్న డ్రామా జరిగింది. గ్రీన్ ఆ బంతిని కవర్స్‌లో ఉన్న రోహిత్ వైపు నెట్టాడు. మిస్ ఫీల్డ్ అనుకుని గౌతమ్ పరుగు కోసం ముందుకు వచ్చాడు. కానీ, నాన్ స్ట్రయికర్ దీపక్ హుడా ఆసక్తి చూపింకచపోవడంతో వెనక్కి వెళ్లాడు. అయితే, ఈలోపు గ్రీన్ నుంచి బంతిని అందుకున్న రోహిత్ డైరెక్ట్‌గా వికెట్ల మీదకు విసరడంతో గౌతమ్ ఔటవ్వక తప్పలేదు.పై రెండు రనౌట్లలో భాగస్వామి అయిన దీపక్ హుడా కూడా రనౌట్‌గానే పెవిలియన్‌కు చేరడం గమనార్హం. ఆకాశ్ మధ్వాల్ వేసిన (14.5వ ఓవర్) బంతిని నవీనుల్ హక్ బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా ఆడాడు. కామెరూన్ గ్రీన్ అద్భుతంగా బంతిని ఆపాడు. నాన్ స్ట్రయికింగ్‌లో ఉన్న దీపక్ హుడా స్ట్రయికర్ ఎండ్ వైపు వచ్చేశాడు. ఈలోపు నవీనుల్ హక్ కాస్త ముందుకొచ్చి తిరిగి క్రీజ్‌లోకి వెళ్లిపోయాడు. ఈ సమయంలో గ్రీన్ విసిరిన బంతిని బౌలర్ మధ్వాల్ అందుకొని నాన్ స్ట్రయికింగ్ ఎండ్ వైపు ఉన్న రోహిత్‌కు అందించాడు. హిట్ మ్యాన్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వికెట్లను పడగొట్టడంతో దీపక్ హుడా నిరాశగా పెవిలియన్‌కు చేరాడు.ముంబయి తొలుత బ్యాటింగ్ చేసి 183 పరుగులను లఖ్‌నవూకు లక్ష్యంగా నిర్దేశించింది. కీలక సమయంలో వికెట్లు పడినప్పటికీ.. క్రీజ్‌లో స్టొయినిస్ (40), దీపక్ హుడా (15) ఉండటంతో లఖ్‌నవూ విజయంపై నమ్మకంగానే ఉంది. చివరి పది ఓవర్లలో 108 పరుగులు చేయాల్సి ఉన్నా లఖ్‌నవూ బెదరలేదు. కానీ రనౌట్లు లఖ్‌నవూ కోలుకోనీయకుండా చేశాయి. దీంతో 81 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అలా రెండో క్వాలిఫయర్‌కి వెళ్దాం అనుకున్న లఖ్‌నవూ ఆశలు ఆవిరైపోయాయి.

# గుజరాత్‌తో మ్యాచ్.. ధోనీ కాస్త నిరాశగా కనిపించాడు: సంజయ్ మంజ్రేకర్



తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించిన చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2023 సీజన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది.అయితే, మ్యాచ్ సందర్భంగా అంపైర్లతో సీఎస్‌కే కెప్టెన్ ధోనీ చర్చించడంపై సోషల్ మీడియాలో విభిన్నంగా స్పందనలు వస్తున్నాయి. యువ పేసర్ పతిరణను బౌలింగ్ తీసుకొచ్చేందుకు ధోనీ కావాలనే అలా చేశాడని క్రికెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. దాదాపు నాలుగు నిమిషాల పాటు ఇలా వారి మధ్య చర్చ జరిగింది. చివరికి పతిరణ బౌలింగ్ వేసేందుకు అంపైర్లు అవకాశం ఇవ్వడంతో అక్కడితో సమస్య ముగిసిపోయింది. తాజాగా దానిపై టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు, క్రికెట్ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ విశ్లేషించాడు."ధోనీ - అంపైర్ల మధ్య ఏం జరిగిందో తెలియదు. పతిరణ తొమ్మిది నిమిషాల పాటు బయట ఉన్నట్లు తెలిసింది. అంపైర్లతో ధోనీ చర్చించిన సమయం కూడా కౌంట్ చేస్తారో లేదో కూడా తెలియదు. చివరి పతిరణకు బౌలింగ్ వేయడానికి అనుమతి వచ్చింది. ఇదంతా ధోనీకి ఫేవర్‌గా జరిగిపోయింది. ఆ మ్యాచ్ సందర్భంగా ధోనీ కాస్త నిరాశగా ఉన్నాడనిపించింది. రషీద్ ఖాన్ ఎలా ఆడతాడనేది తెలుసు. అందుకే, తాను ఎంతో నమ్మకంగా ఉండేవారికే బంతిని ఇవ్వాలని భావించాడు. ఇదొక వ్యూహం. అద్భుతంగా పని చేసింది" అని సంజయ్ తెలిపాడు.ఫైనల్‌కు చేరిన చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడే జట్టేదో తెలియాలంటే శుక్రవారం వరకు ఆగాల్సిందే. మొదటి క్వాలిఫయర్‌లో ఓడిన గుజరాత్ టైటాన్స్ - ఎలిమినేటర్ విజేత ముంబయి ఇండియన్స్ మధ్య రెండో క్వాలిఫయర్ జరగనుంది. ఇందులో విజయం సాధించిన జట్టు టైటిల్ కోసం సీఎస్‌కేతో తలపడనుంది. ఐపీఎల్ 2023 సీజన్ ఫైనల్ మ్యాచ్ మే 28న అహ్మదాబాద్ వేదికగా జరగనుంది.


# ఐపీఎల్‌తో భారం పెరిగిపోతోంది: ధోనీ



చెన్నై : నెలల తరబడి ఐపీఎల్‌కోసం సన్నద్ధం కావడం తనపై ఎంతో భారం పెరిగనట్టవుతోందని చెన్నై కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అన్నాడు. తన రిటైర్మెంట్‌పై తగిన నిర్ణయం తీసుకునేందుకు ఇంకా ఎనిమిది..తొమ్మిది నెలల సమయముందన్నాడు. ప్రస్తుత సీజనే ధోనీకి చివరిదని పలువురు భావిస్తున్నా ధోనీ మాత్రం ఆ విషయమై నోరు మెదపడం లేదు.మంగళవారం గుజరాత్‌పై విజయానంతరం ధోనీ మీడియాతో మాట్లాడుతూ ఐపీఎల్ తనపై ఎంతో భారం వేసిందని, తాను నాలుగు నెలలుగా ఇంటికి దూరంగా ఉన్నానన్నాడు. ఐపీఎల్ తనపై ఎంతో భారాన్ని మోపిందని, డిసెంబర్‌లో వేలం జరిగే నాటికి ఒక నిర్ణయం తీసుకుంటానని ధోనీ తెలిపాడు.

# ఇంజినీర్ టు క్రికెటర్.. పాతికేళ్లకు ఎంట్రీ.. ఇదీ ఆకాశ్ మధ్వాల్ స్టోరీ!

ఐపీఎల్ సీజన్ 2023 ఎలిమినేటర్ మ్యాచ్‌లో లఖ్‌నవూను చిత్తు చేసి ముంబయి ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర యువ బౌలర్ ఆకాశ్ మధ్వాల్‌దే.కేవలం ఐదే పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసి సంచలన బౌలింగ్ చేశాడు. దీంతో అందరి దృష్టి ఈ బౌలర్‌పై పడింది. ఇంతకీ అతడెవరా..? అని వెతికేయగా మధ్వాల్ గురించి పలు ఆసక్తికర విషయాలు తెలిశాయి. మరి అవేంటో మీరూ చదివేయండి..ఐదేళ్ల కిందట వరకు కేవలం టెన్నిస్ బాల్‌తోనే ఆట. ఉత్తరాఖండ్ నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి అడుగు పెట్టిన తొలి బౌలర్‌గా రికార్డు. దేశవాళీ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ వంటి బ్యాటర్‌కు బంతులేసిన అనుభవం. ఇంజినీరింగ్ చదివి ఉద్యోగం మానేసి క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకోవడంపై బంధువుల నుంచి ఉచిత సలహాలు.. ఇదీ సంక్షిప్తంగా ఆకాశ్ మధ్వాల్ బయోడేటా. రూర్కీలో 1993లో జన్మించిన ఆకాశ్ సివిల్ ఇంజినీరింగ్‌ను పూర్తి చేశాడు. సాధారణంగా క్రికెటర్ కావాలని కోరుకుంటే చిన్నప్పటి నుంచే దానిని కెరీర్‌గా స్వీకరిస్తారు. కానీ, ఆకాశ్ మాత్రం ఇంజినీరింగ్ పూర్తయ్యాక ఉద్యోగం చేసిన తర్వాత క్రికెటర్‌గా మారాడు.పాతికేళ్ల వయసులో ఆకాశ్ మధ్వాల్ 2019లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆడేందుకు తొలిసారి ఉత్తరాఖండ్ జట్టుకు ఎంపికయ్యాడు. ఆ ఏడాదే ఉత్తరాఖండ్‌కు ఆడే అవకాశం మొదటిసారి లభించింది. అప్పటి వరకు టెన్నిస్ బంతితోనే ఆడిన ఆకాశ్.. తొలిసారి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనే రెడ్ బాల్‌ను చేతబట్టాడు. అదీనూ టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు, ఉత్తరాఖండ్‌కు కోచ్‌గా పనిచేసిన వసీం జాఫర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రయల్స్‌లో పాల్గొనడం ఆకాశ్‌కు కలిసొచ్చింది. జాఫర్ చొరవ చూపించి మద్దతుగా నిలవడంతో తన సత్తా ఏంటో మధ్వాల్ నిరూపించుకొన్నాడు. దీంతో ఐపీఎల్ ఎంట్రీకి తలుపులు తెరుచుకున్నాయి.కీలక ఆటగాళ్లను వెతికి తెచ్చుకోవడంలో ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. అందులో భాగంగానే ఆకాశ్ మధ్వాల్ ప్రదర్శనను గమనించిన ముంబయి అతడికి అవకాశం కల్పించింది. అలా కేవలం రూ. 20 లక్షలకు సొంతం చేసుకున్నప్పటికీ.. గత సీజన్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ ఆడలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ సందర్భంగా సూర్యకుమార్ గాయపడటంతో అతడి స్థానంలో ఆకాశ్ జట్టులోకి వచ్చాడు. ఒక్క మ్యాచ్ ఆడకపోయినా.. నెట్ బౌలర్‌గా నాణ్యమైన ప్రదర్శనతో యాజమాన్యం దృష్టిలో పడ్డాడు. ఈ సీజన్‌లోనూ బుమ్రా లేకపోవడంతో అవకాశం లభిస్తుందని భావించినప్పటికీ.. దక్కలేదు. కానీ, ఆర్చర్ కూడా దూరం కావడంతో మధ్వాల్‌కు ఛాన్స్ వచ్చింది. ఈ సీజన్‌లోనే ఇప్పటివరకు అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. తాజా సీజన్‌లో ఏడు మ్యాచుల్లోనే 13 వికెట్లు తీశాడు.టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రిషభ్ పంత్‌కు ఆకాశ్ మధ్వాల్ సహచరుడే. ఇద్దరూ ఒకే ప్రాంతం నుంచి వచ్చారు. అలాగే పంత్‌కు కోచింగ్ ఇచ్చిన అత్వార్ సింగ్ వద్దే ఆకాశ్ కూడా శిక్షణ తీసుకున్నాడు. దేశవాళీలో ఆకాశ్ ఆటతీరుకు అతడిని కెప్టెన్సీ వరించింది. ఉత్తరాఖండ్ జట్టుకు సారథిగా నియమిస్తూ క్రికెట్ సంఘం నిర్ణయం తీసుకోవడం విశేషం.బంతిని తక్కువ బౌన్స్‌తో జారవిడిచేలా వేయడం ఆకాశ్ మధ్వాల్ ప్రత్యేకత. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై నాలుగు వికెట్లు తీసిన ఆకాశ్.. ఈసారి మాత్రం మరింత కట్టుదిట్టంగా బంతులను సంధించాడు. అత్యంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ వేసిన బౌలర్‌గా మారాడు. లఖ్‌నవూపై 3.3 ఓవర్లలో కేవలం ఐదు పరుగులే ఇచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. లఖ్‌నవూ బ్యాటర్ బదోనిని క్లీన్ బౌల్డ్ చేసిన తర్వాత బంతికే డేంజరస్ బ్యాటర్ నికోలస్ పూరన్‌ను బోల్తా కొట్టించాడు. టెస్టుల్లో మాత్రమే చూసే లెంగ్త్‌తో బంతిని సంధించి వికెట్లు రాబట్టాడు.



# గంభీర్ ఓ లెజెండ్.. దేశం మొత్తం ఆయనను గౌరవిస్తుంది.. మైదానంలో

"గంభీర్ ఓ దిగ్గజ క్రికెటర్. ఇండియా మొత్తం ఆయనను గౌరవిస్తుంది. భారత క్రికెట్‌కు ఆయన ఎనలేని సేవ చేశాడు.మెంటార్‌గా, కోచ్‌గా, క్రికెట్ లెజెండ్‌గా ఆయన పట్ల నాకు గౌరవం ఉంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. కెరీర్‌లో ఎలా ముందుకు సాగాలో ఎన్నో సూచనలు ఇచ్చారు.మైదానం లోపల, వెలుపలా ఎలా ఉండాలో నేర్పించారు" అని లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్, అఫ్గనిస్తాన్ పేసర్ నవీన్ ఉల్ హక్ అన్నాడు. టీమిండియా మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ దిగ్గజ ఆటగాడని, అతడి మార్గనిర్దేశనంలో అనేక విషయాలు నేర్చుకున్నానని చెప్పుకొచ్చాడు.తొలి సీజన్‌లోనేఐపీఎల్-2023తో క్యాష్ రిచ్ లీగ్‌లో అడుగుపెట్టిన నవీన్.. రాజస్తాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో లక్నో తరఫున అరంగేట్రం చేశాడు. ఈ సీజన్‌లో మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడిన నవీన్ 11 వికెట్లు పడగొట్టాడు. ఇక బుధవారం ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 4 ఓవర్ల కోటా పూర్తి చేసి 38 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.కోహ్లితో వాగ్వాదంతో ఒక్కసారిగాచెన్నై మ్యాచ్‌లో నవీన్ మెరుగ్గా రాణించినప్పటికీలక్నో 81 పరుగుల తేడాతో ఓడిటోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇదిలా ఉంటే.. ఆట కంటే కూడా టీమిండియా స్టార్, ఆర్సీబీ బ్యాటర్ విరాట్ కోహ్లితో వాగ్వాదం, తదనంతరం కోహ్లిని ఉద్దేశించి చేసిన సోషల్ మీడియా పోస్టులతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచాడు.ఇక ఆర్సీబీతో మ్యాచ్ సందర్భంగా కోహ్లితో వాగ్వాదం సమయంలో నవీన్‌కు గంభీర్ అండగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరిని కోహ్లి ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ట్రోల్ చేశారు. అంతేకాదు.. నవీన్ బౌలింగ్ చేయడానికి వచ్చిన ప్రతిసారికోహ్లి నామస్మరణతో స్టేడియాన్ని హోరెత్తించారుగంభీర్ లెజెండ్.. ఎన్నో విషయాలు



నేర్చుకున్నాఈ నేపథ్యంలోకింగ్ అభిమానులు అలా చేయడాన్ని ఆస్వాదిస్తానన్న నవీన్.. గంభీర్‌తో తనకున్న అనుబంధం గురించి చెప్పుకొచ్చాడు. గంభీర్ తనకు అన్ని విధాలా మద్దతుగా నిలిచాడని పేర్కొన్నాడు. ఈ మేరకు ముంబైతో మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. " మెంటార్, కోచ్ .. ప్లేయర్ ఎవరైనా గానీ.. ఎవరికైనా గానీ నా వంతు సాయం చేయాల్సి వచ్చినపుడు నేను వెనకడుగు వేయను.అలాగే ఇతరుల నుంచి అదే ఎక్స్‌పెక్ట్ చేస్తా. గంభీర్ నాకు ఎన్నో విషయాలు నేర్పించారు" అని నవీన్ ఉల్ హక్ తెలిపాడు. కాగా ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడిన లక్నో తమ రెండో సీజన్‌ను కూడా నాలుగో స్థానంతో ముగించింది. మరోవైపు.. లక్నోపై గెలిచిన ముంబై క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది.

# చైనీస్ తైపీని 18-0 తేడాతో చిత్తు చేసిన భారత్



సలాలా (ఒమన్): ఆసియా కప్ జూనియర్ పురుషుల హాకీ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ భారీ విజయంతో బోణీ కొట్టింది. చైనీస్ తైపీతో బుధవారం జరిగిన పూల్ 'ఎ' తొలి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా గోల్స్ వర్షం కురిపించి 18-0తో గెలుపొందింది.భారత ఆటగాళ్ల ధాటికి చైనీస్ తైపీ ఆటగాళ్లు చేతులెత్తేశారు. భారత్ తరఫున అరైజీత్ సింగ్ హుండల్ (19వ, 19వ, 30వ, 59వ ని.లో) నాలుగు గోల్స్... అమన్‌దీప్ (38వ, 39వ, 41వ ని.లో) మూడు గోల్స్ సాధించారు.బాబీ సింగ్ ధామి (10వ, 46వ ని.లో), ఆదిత్య అర్జున్ లలాగే (37వ, 37వ ని.లో), కెప్టెన్ ఉత్తమ్ సింగ్ (10వ, 59వ ని.లో) రెండు గోల్స్ చొప్పున చేశారు.

# పురుషులూ,మీకు అంగస్తంభన,బలహీనత సమస్య ఉంటే,కడుపునిండా పుచ్చకాయ తినండి!మీసమస్యకు పరిష్కారం దొరికినట్లే



అంగస్తంభన సమస్య పురుషులలో చాలా సాధారణం. ముఖ్యంగా వయసు పెరిగే కొద్దీ. సిల్డెనాఫిల్ (వయాగ్రా) వంటి కొన్ని మందులు రక్త ప్రవాహాన్ని ప్రోత్సహిస్తాయి మరియు అంగస్తంభన సమస్యను తగ్గించడానికి సహాయపడతాయి. అంగస్తంభన సమస్యను తగ్గించడానికి కొన్ని మూలికా మందులు మరియు సహజ మందులు కూడా ఉన్నాయి. ఈ ఉత్పత్తులలో ఒకటి పుచ్చకాయ, ఇది శరీరంలో వేడిని, వేసవి ఎండలో శరీరాన్ని చల్లబరుస్తుంది. 24లీ7 పుచ్చకాయలో లభించే అమైనో ఆమ్లాన్ని ఎల్-సిట్రులైన్ అంటారు. జననేంద్రియాలకు రక్త ప్రవాహాన్ని ప్రేరేపించడం దీని ప్రధాన విధి. అంగస్తంభన సమస్యను తగ్గించడానికి మీరు పుచ్చకాయను, పుచ్చకాయ పండ్లతో తయారుచేసి జ్యూస్ ను తీసుకోవాలని ఎల్-సిట్రులైన్ పై చేసిన ఒక అధ్యయనం సూచించింది. పుచ్చకాయ, ఎల్-సిట్రులైన్ మరియు అంగస్తంభన బలహీనత గురించి తెలుసుకోవడానికి మరింత చదవడం కొనసాగించండి ... రీసెర్చ్ పుచ్చకాయ పండులో ఎల్-సిట్రులైన్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది ఒక రకమైన అమైనో ఆమ్లం. శరీరంలోని నైట్రిక్ ఆక్సైడ్ వ్యవస్థ, అది రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. ఫలితంగా రక్తపోటు పెరుగుతుంది. రక్త ప్రవాహాన్ని కూడా మెరుగుపరుస్తుంది. జీఎమ్‌పిఎస్ వంటి ఎంజైమ్‌లను ప్రోత్సహించడంలో ఎల్-సిట్రులైన్ చాలా సహాయపడుతుంది. రక్త ప్రవాహంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎల్-సిట్రులైన్ ఎక్కువగా తినడం వల్ల న్యూరోటిక్ బలహీనత తగ్గుతుంది మీకు ఇంటర్నెట్‌లో ఎల్-సిట్రులైన్ గురించి చాలా అశాస్త్రీయ సమాచారం ఉంది. ముఖ్యంగా సప్లిమెంట్ తయారీదారు నుండి ఈ సమాచారం పొందుపరచబడినది. అంగస్తంభన-నరాల బలహీనతకు కొన్ని అధ్యయనాలు మాత్రమే శాస్త్రీయంగా ఎల్-సిట్రులైన్ బలహీనతకు దోహదం చేస్తాయని నివేదించాయి. యూరాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయన నివేదిక ప్రకారం, ఎల్-సిట్రులైన్ సప్లిమెంట్‌ను ఒక నెల పాటు తీసుకున్న 24 మంది పురుషులలో తేలికపాటి బలహీనత సమస్యలో స్వల్ప మెరుగుదల కనిపించింది. మగ ఎలుకలపై పుచ్చకాయ పండ్లతో చేసిన ప్రయోగం వారి లైంగిక చర్యలో మెరుగుదల చూపించింది. ఎల్-సిట్రులైన్ తీసుకోవడం ఎంత సురక్షితం అనే దానిపై అధ్యయనం జరిగింది. ఎల్-సిట్రులైన్ సప్లిమెంట్స్ మీ వైద్యుడిని సంప్రదించిన తర్వాత మీరు ఎల్-సిట్రులైన్ సప్లిమెంట్ పొందవచ్చు. ఇది ఎలాంటి దుష్ప్రభావాలను కలిగిస్తుందో తెలియదు. మీరు ఇప్పటికే తేలికపాటి బలహీనత కోసం వయాగ్రాను తీసుకుంటుంటే ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మీరు తెలుసుకోవలసినది ఏమిటంటే, ఈ అనుబంధం మితమైన మరియు మితమైన బలహీనతకు సహాయపడుతుంది. భద్రత మరియు స్వచ్ఛత కొరకు అనుబంధాన్ని ఈఆం పర్యవేక్షిస్తుంది. మీరు ఈ మందులను ధృవీకరించబడిన షాపుల నుండి కొనుగోలు చేయవచ్చు. యొక్క ఇతర వనరులు సప్లిమెంట్‌లో లభించే ఎల్-సిట్రులైన్ కంటెంట్‌ను మీరు భర్తీ చేయాల్సిన అవసరం ఉంటే, మీరు రోజుకు 3.1 / 2 కప్పుల పుచ్చకాయను తినాలి. దాని నిష్పత్తి నారింజ మరియు పసుపు పుచ్చకాయలో కొద్దిగా ఎక్కువ. సాంప్రదాయ ఎర్ర పుచ్చకాయకు బదులుగా మీరు వీటిని తీసుకుంటే, మీరు తక్కువ తినవలసి ఉంటుంది. ఎల్-సిట్రులైన్ మీకు సహజంగా లభించే కొన్ని ఆహారాలను కలిగి ఉంది. వీటిలో ప్రధానంగా వెల్లుల్లి, చేపలు మరియు చిక్కుళ్ళు ఉన్నాయి. పుచ్చకాయ ప్రయోజనాలు మరియు ఆపదలు అంగస్తంభన, నరాల బలహీనత ఉన్న పురుషులు పుచ్చకాయ లేదా సప్లిమెంట్‌తో ఎల్-సిట్రులైన్‌ను పరిమితంగా తీసుకోవచ్చు. మీరు పుచ్చకాయను తినేటప్పుడు, మీరు ఎల్-సిట్రులైన్ మాత్రమే కాకుండా మరికొన్ని పోషకాలను పొందుతారు. పుచ్చకాయ పండ్లలో విటమిన్ ఎ మరియు సి అధికంగా ఉంటాయి, అలాగే ఫైబర్ మరియు పొటాషియం ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు యాంటీఆక్సిడెంట్లు మన మొత్తం ఆరోగ్యానికి మరియు దీర్ఘకాలిక ఆరోగ్యానికి మంచివి. కానీ అది మితంగా తీసుకోవాలి. నేషనల్ సెంటర్ ఫర్ కాంప్లిమెంటరీ అండ్ ఇంటిగ్రేటివ్ హెల్త్ ప్రకారం, అధిక స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు కూడా హానికరం. సప్లిమెంట్లలో లభించే యాంటీఆక్సిడెంట్లు తాజా పండ్లలో లభించే యాంటీఆక్సిడెంట్లకు మంచి ప్రత్యామ్నాయం కాదు. శరీరం యాంటీఆక్సిడెంట్‌ను సప్లిమెంట్స్‌లో అదే విధంగా చికిత్స చేయదు. పండ్లుతో నిజంగా ఎటువంటి ప్రమాదం ఉండదు. అయితే మీకు పుప్పొడి అలెర్జీ ఉంటే, మీరు జాగ్రత్త తీసుకోవడం చాలా అవసరం. ఉబ్బసం సమస్య ఉంటే గడ్డి పుప్పొడి అలెర్జీ ఉన్న వ్యక్తులు తాజా పండ్లు మరియు కూరగాయలకు అలెర్జీ కలిగి ఉండవచ్చు. దీనిని ఓరల్ అలెర్జీ సిండ్రోమ్ (రాయా) అంటారు. రాయా యొక్క మితమైన లక్షణాలు. ఇది ప్రధానంగా స్కిన్ రాష్. శ్వాసకోశ సమస్య వంటి అలెర్జీ రావడం చాలా అరుదు. అటువంటి ప్రతిచర్యను నివారించడానికి మీరు శీతా కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీకు ఉబ్బసం ఉంటే, వైద్యుడిని సంప్రదించిన తరువాత సప్లిమెంట్ తీసుకోండి. ఈ ఔషధం ఒకవేళ ఎల్-సిట్రులైన్‌ను తిప్పికొట్టవచ్చు × నరాల బలహీనత × రక్తపోటు × ధమనుల వ్యాధి × నాడీ వ్యవస్థ వ్యాధి డాక్టర్‌తో మాట్లాడండి మీరు ఎల్-సిట్రులైన్ సప్లిమెంట్ తీసుకోవాలనుకుంటే, మీరు వైద్యుడిని సంప్రదించి వారి సలహాలను పొందాలి. మీరు ఇప్పటికే ఎలాంటి మాత్రలు లేదా మందులు తీసుకుంటుంటే ఇది చాలా అవసరం. ఎల్-సిట్రులైన్ జననేంద్రియ ఆరోగ్యంలో ఒక భాగంగా ఉండాలి మరియు మీరు తీసుకుంటున్న ఔషధానికి ఇది ప్రత్యామ్నాయం కాదు. మీకు ఉన్న అన్ని ఎంపికల గురించి మీ వైద్యుడితో మాట్లాడండి.అంగస్తంభన, నరాల యొక్క బలహీనతను సహజంగా తొలగించే మార్గాలలో పుచ్చకాయ ఒకటి. కానీ దీర్ఘకాలంలో, పుచ్చకాయ మాత్రమే తినడం వల్ల ఈ సమస్య పరిష్కారం కాదు. డాక్టర్‌తో మాట్లాడండి మరొక సమస్య ఏమిటంటే బలహీనత. అధిక కొలెస్ట్రాల్ మిమ్మల్ని బలహీనంగా మార్చుతుంది. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, మీరు వైద్యుడిని సంప్రదించి వారి నుండి సలహాలు తీసుకోవడం చాలా ముఖ్యం. దీనిని పరిష్కరించగలిగితే, అప్పుడు సమస్యను పరిష్కరించవచ్చు. ఇది మీ లిబిడోను పెంచడమే కాక, యాంటీ ఆక్సిడెంట్ కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. తీవ్రమైన బలహీనత సమస్యపై ఎల్-సిట్రులైన్ సప్లిమెంట్స్ పెద్ద ప్రభావాన్ని చూపకపోవచ్చు. వయాగ్రాగా దీనిపై పెద్దగా అధ్యయనం జరగలేదు.

# లవంగం నూనెతో కంటి చుట్టూ నల్లని వలయాలు అదృశ్యం..



పెరుగుతున్న కాలుష్యం మరియు జీవనశైలి కారణంగా శరీరం మరియు చర్మంపై అనేక ప్రతికూల ప్రభావాలు కనిపిస్తున్నాయి. చర్మంలో మొటిమలు మరియు మచ్చలు మొదలైనవి, వీటితో పాటు ఈ సమస్యలలో ఒకటి కళ్ళ క్రింద లోతైన నల్లని గుంటలు లేదా నల్లని వలయాలు. ఈ నల్లని వలయాలను వదిలించుకోవడానికి మీరు చాలా ఉపాయాలు కూడా ప్రయత్నించి ఉంటారు.

కానీ మీరు సరిగా నిద్రపోనప్పుడు, ఆలస్యంగా నిద్ర మరియు ఒత్తిడి కారణంగా ఇది మళ్లీ మళ్లీ సంభవిస్తుంది. ఈ రోజు మేము మీ వంటగది నుండి మీ కోసం ఒక రెసిపీని తీసుకువచ్చాము, ఇది ఈ కళ్ళ క్రింది మీకు ఇబ్బందిని కలిగించే వలయాలను చాలా



సులభంగా తొలగిస్తుంది. ఆహారంలో మసాలా దినుసుగా ఉపయోగించే లవంగం లేదా లవంగాలు ఆరోగ్యానికి సమానంగా అందానికి కూడా అంతే ముఖ్యంగా పనిచేస్తుంది. ఆరాధన, ఆహారం, ఆరోగ్యం మరియు అందానికి సంబంధించిన ప్రతి ఉత్పత్తిలో లవంగాలను ఎందుకు వాడవచ్చు. లవంగ నూనెలో జింక్, భాస్వరం, విటమిన్ ఎ, సోడియం మరియు కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. లవంగం



నూనెలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ మరియు క్రిమినాశక మందులుగా కూడా పనిచేస్తుందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. దీని లక్షణాలు ఆరోగ్యం మరియు అందానికి ఒక వరం. కళ్ళ చుట్టూ కనిపించే నల్లని వలయాలతో మీరు బాధపడుతుంటే, లవంగం నూనె మీకు ఒక వరంలా ఉంటుంది. లవంగా నూనె కళ్ళ చూట్టూ పూయడం వల్ల లవంగా నూనె కళ్ళ చూట్టూ పూయడం వల్ల మీ కళ్ళ చుట్టూ రక్త ప్రసరణ పెరుగుతుంది మరియు ఈ నల్లని వలయాలు కొద్ది రోజుల్లో అదృశ్యమవుతాయి. మీరు కోరుకుంటే, లవంగం నూనె సహాయంతో మొటిమల నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. ఇందుకోసం మీరు 3 చుక్కల లవంగా నూనెను తేనెతో కలిపి మొటిమల ప్రదేశంలో పూయాలి. కొన్ని రోజులు దీన్ని నిరంతరం చేయడం ద్వారా, మీరు మొటిమల సమస్యల నుండి బయటపడతారు. కళ్ళక్రింద నల్లని వలయాలు ఏర్పడటానికి కొన్ని కారణాలు ఎక్కువ లేదా తక్కువ



నిద్రించడం. సరిగ్గా ఆహారం తీసుకోలేకపోతున్నారు. తగినంత విశ్రాంతి లేకపోవడం. పోషకాహారం తీసుకోక పోవడం వల్ల బలహీనత. చాలా మేకప్ చేయడం తామర మరియు దురద వంటి చర్మ వ్యాధులు. ముక్కు అలెర్జీ. ఎండలో ఎక్కువసేపు ఉండటం. నల్లని వలయాలు ఇది మాత్రమే కాదు, నల్లని వలయాలు కలిగి ఉండటం మీ జన్యువులపై కూడా ఆధారపడి ఉంటుంది. మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు కలిగి ఉంటే, మీ విషయంలో కూడా ఎక్కువ అవకాశం ఉంది. కొంతమందిలో, కళ్ళ క్రింద ఉన్న ఈ నల్ల గుంటలు కొంత వయస్సు తర్వాత వాటంతట అవే వెళ్లిపోతాయి. లవంగం నూనె ప్రయోజనాలు లవంగా నూనెలో లభించే విటమిన్లు, పోషకాలు చర్మానికి చాలా మేలు చేస్తాయి. లవంగా నూనె విటమిన్ ఎ, సోడియం, కాల్షియం, జింక్ మరియు భాస్వరం తో తయారవుతుంది.

ఇది మాత్రమే కాదు, లవంగా నూనెలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ మరియు క్రిమినాశక లక్షణాలు ఉన్నాయి. ఈ కారణంగా చర్మం యవ్వనంగా మరియు మెరుస్తూ కనిపిస్తుంది. దాని లక్షణాల కారణంగా లవంగా నూనె చాలా చర్మ సమస్యలకు ఉత్తమమైన హోం రెమెడీగా పరిగణించబడుతుంది.కళ్ళ క్రింద ఎలా ఉపయోగించాలి లవంగా నూనెను ఉత్తమ ఫలితాల కోసం అనేక విధాలుగా ఉపయోగించవచ్చు. కళ్ళ క్రింద వర్తించేటప్పుడు, మొదట దానిని సుగంధ ద్రవ్యాలతో కలపాలి


(పెర్ఫ్యూమ్‌లను తయారు చేయడానికి ఉపయోగించే మందపాటి, జిగట పదార్థం), వాటితో కలపడం వల్ల మందపాటి పేస్ట్‌గా మారుతుంది, ఇది మీరు పత్తి సహాయంతో కంటి కింద సున్నితంగా మర్ద చేయాలి. అయితే, కళ్ళకు అంటకుండా జాగ్రత్తపడాలి. లేదంటే కళ్ళలో పూసినప్పుడు కళ్ళ నుం డి నీరు వస్తుంది. వారానికి రెండుసార్లు వర్తించండి. లవంగా నూనె జిడ్డుగల చర్మానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది, ఎందుకంటే ఈ నూనె చర్మంలో అదనపు నూనెను సులభంగా తొలగిస్తుంది. ఉదయాన్నే నిద్రలేచిన తరువాత, లవంగం నూనెను ఇతర ఎసెన్షియల్ నూనెతో (ఒక రకమైన రసాయన) కలిపి పూయండి. సుమారు 20 నిమిషాల తర్వాత కడగాలి, అది ముఖాన్ని ప్రకాశవంతం చేస్తుంది.

# ఇంటి చిట్కాలు కూడా పురుషులు మెచ్చుకునే రూపాన్ని ఇస్తాయి

అందం సంరక్షణలో స్త్రీలు చూపించే శ్రద్ధ పురుషులకు లేకపోవటం వాస్తవం. అయితే, ఈ రోజుల్లో యువకులు వారి చర్మ సంరక్షణ కోసం శ్రద్ధ వహిస్తున్నారు. నేటి పురుషులు వస్త్రధారణ మరియు చర్మ సంరక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నందున, పురుషుల అందం అవసరాలు పెరిగాయి. మహిళలతో పోలిస్తే గడ్డం పెరుగుదల మరియు బైక్ రైడింగ్ వంటి ఇతర కారణాల వల్ల పురుషుల చర్మం మరింత నీరసంగా కనబడుతుంది.దుమ్ము, కాలుష్యం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, మొటిమలు మరియు చర్మశుద్ధి వంటి అనేక అంశాలు చర్మం నీరసంగా మరియు నల్లగా కనిపిస్తాయి. ఈ సమస్యలను తగ్గించడానికి మరియు వాటి చర్మం రంగును మెరుగుపరచడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ ఉత్పత్తులు రసాయనాలను కలిగి ఉన్నందున అందరికీ అనుకూలంగా ఉండకపోవచ్చు. కాబట్టి, రసాయన రహిత సౌందర్య సాధనాలకు బదులుగా మీ చర్మాన్ని రక్షించుకోవడానికి మీరు ఇంటి నివారణలను ప్రయత్నించవచ్చు. దుష్ప్రభావాలు లేకుండా కొన్ని ఉత్తమమైన ఇంటి నివారణలను పరిశీలిద్దాం.నిమ్మ మరియు తేనెనిమ్మ మరియు తేనెనిమ్మకాయ ముఖంను శుద్ధిచేసే సహజ ఉత్పత్తి. ఇంట్లో ఫేస్ వాష్ బదులు నిమ్మరసం వాడవచ్చు. ఇది బ్లీచ్ లక్షణాలు కలిగి ఉంటుంది, దీన్ని చర్మానికి ఉపయోగించడం వల్ల చర్మం తాజాగా మరియు అందంగా కనిపిస్తుంది. నిమ్మరసం మరియు తేనెతో బాగా కలపండి. తేనె చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. ముఖం మీద ఉన్న దుమ్ము మరియు ధూళిని తొలగించడానికి తేనె సహాయపడుతుంది. మీ ముఖాన్ని శుభ్రం చేయడానికి మీరు పైనాపిల్ ఔషదం కూడా ఉపయోగించవచ్చు. పైనాపిల్ ముక్కతో ముఖాన్ని రుద్దండి. అప్పుడు మీ ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి. ఉత్తమమైన చర్మాన్ని పొందడానికి ఈ పద్ధతిని క్రమం తప్పకుండా పాటించడం మంచిదితేనె మరియు కాఫీ'తేనె మరియు కాఫీఒక టీస్పూన్ తేనె, ఒక టీస్పూన్ కాఫీ పొడి మరియు కొన్ని చుక్కల ఆలివ్ ఆయిల్ తీసుకోండి. ఈ పదార్థాలను బాగా కలపండి



మరియు మీ ముఖం మీద వర్తించండి. ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసి, నీటితో శుభ్రం చేసుకోండి. ఈ మిశ్రమం మీ చర్మం నుండి చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. ఈ విధంగా మీ చర్మం తాజాగా మరియు మృదువుగా అనిపిస్తుంది.బాదం, గంధం మరియు వేపబాదం, గంధం మరియు వేపపేస్ట్ చేయడానికి వేపఆకును పేస్ట్ చేయండి. వేప పేస్ట్‌లో గంధపు పొడి, బాదం పొడి, పసుపు పొడి వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ పద్ధతి మీ ముఖం ప్రకాశవంతంగా మరియు తాజాగా కనిపించడానికి సహాయపడుతుంది.ఆరెంజ్ జ్యూస్ మరియు పసుపు పేస్ట్ఆరెంజ్ జ్యూస్ మరియు పసుపు పేస్ట్ఆరోగ్యకరమైన చర్మానికి ఆరెంజ్ సమర్థవంతమైన ఇంటి నివారణ. ఈ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది మరియు చర్మం రంగును పెంచుతుంది. ఆరెంజ్ చర్మం రంగు మరియు ఆకృతిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రెండు టేబుల్‌స్పూన్ల నారింజ రసాన్ని చిటికెడు పసుపు పొడితో కలపండి. ఈ మిశ్రమాన్ని బాగా కలపండి మరియు మీ ముఖం మీద దీన్ని అప్లై చేసి 20 నిమిషాలు వదిలివేయండి. సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి. ఈ పద్ధతిని క్రమం తప్పకుండా అనుసరించండి.బొప్పాయి మాస్క్‌బొప్పాయి మాస్క్‌చర్మ సంరక్షణకారులకు బొప్పాయి ప్రధాన ఆయుధం. బొప్పాయి మన చర్మాన్ని ఆరోగ్యంగా మరియు అందంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఆకుపచ్చ బొప్పాయి మీకు ఉపయోగపడుతుంది ఎందుకంటే ఇందులో మీ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి సహాయపడే ఎంజైమ్ అయిన పాపైన్ ఎక్కువ ఉంటుంది. ఈ ముఖానికి ఫేస్ ప్యాక్ వేసుకోవడానికి, బొప్పాయి చర్మాన్ని తీసివేసి మృదువైన పేస్ట్‌గా ఏర్పరుచుకోండి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వండి. గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.టమోటాలు మరియు వోట్స్‌టమోటాలు మరియు వోట్స్‌టొమాటో చర్మ సంరక్షణ అందరికీ తెలుసు. టొమాటో జ్యూస్‌తో మీ ముఖాన్ని శుభ్రపరచడం వల్ల మీ స్కిన్ టోన్ అభివృద్ధి చెందుతుంది మరియు మీకు అందంగా అనిపిస్తుంది. మీ ముఖాన్ని పునరుజ్జీవింపచేయడానికి టొమాటోస్‌ను ఫేషియల్ స్క్రబ్‌తో తయారు చేయవచ్చు. టొమాటో జ్యూస్‌లో కొన్ని వోట్స్ కలిపి ముఖంపై అప్లై చేయాలి. కొద్దిసేపటి తర్వాత దాన్ని శుభ్రం చేసుకోండి.బంగాళాదుంపబంగాళాదుంపబంగాళాదుంపలు చర్మాన్ని క్లియర్ చేయగలదు. ఇది నల్ల మచ్చలను తొలగించడానికి చేయడానికి సహాయపడుతుంది. నల్లగా ఉన్న చర్మాన్ని కాంతివంతం చేయడంలో బంగాళాదుంపలు ఎంజైమ్ కలిగివుంటాయి. పురుషులకు, బంగాళాదుంప ముక్కలతో వారి ముఖాలను మసాజ్ చేయడం సాధ్యపడుతుంది. 15 నిమిషాలు మసాజ్ చేయండి. తర్వాత ముఖాన్ని శుభ్రమైన నీటితో కడగాలి.స్క్రబ్‌లు స్క్రబ్‌లుచర్మంలో డెడ్ స్కిన్ తొలగిపోవడం మంచి ప్రక్రియ ఈ ప్రక్రియలో అడ్డుపడే చర్మం మరియు మలినాలను తొలగించడం ద్వారా లోతైన చర్మ ప్రక్షాళన ఉంటుంది. పురుషులు ఉపయోగించడానికి లెక్కలేనన్ని ముఖ స్క్రబ్‌లు అందుబాటులో ఉన్నాయి. సాలిసిలిక్ ఆమ్లం, ఫ్రూట్ ఎంజైమ్‌లు, సిట్రిక్ యాసిడ్ మరియు గ్లైకోలిక్ ఆమ్లం కలిగిన స్క్రబ్‌లను కొనండి మరియు వాడండి.ఒత్తిడిని నివారించండిఒత్తిడిని నివారించండిఒత్తిడి మీ అందాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడిని నివారించండి మరియు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండండి. మీ చర్మం అందంగా కనబడటానికి టెన్షన్ నుంచి బయటపడటం చాలా ముఖ్యం. ఇది చర్మాన్ని శుభ్రపరుస్తుంది




# పుష్ప పూర్తి కాగానే అతడితోనే బన్నీ సినిమా..!



పుష్ప సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు అందుకొని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు హీరో అల్లు అర్జున్. ఈయన చేసిన చాలా చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచినప్పటికీ.. ఆయన కెరియర్ గ్రాఫ్ ను అమాంతం పైకి లేపిన చిత్రం మాత్రం పుష్పనే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్ గా రాబోతున్న పార్ట్-2 షూటింగ్ లో ప్రస్తుతం బన్నీ చాలా బిజీగా ఉన్నారు. సుకుమార్ దర్శకత్వం వస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా బాక్సాఫీస్ బద్ధలు కొట్టడం ఖాయమని అంతా భావిస్తున్నారు.అయితే ఈ సినిమా చిత్రీకరణ పూర్తికాక ముందే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తన నెక్స్ట్ సినిమాను లైన్ లో పెట్టేశారు. ఇటీవలే అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించి అందరినీ సర్ ప్రైజ్ చేశారు అల్లు అర్జున్.అయితే వీరిద్దరి కాంబోలో వస్తున్నట్లు ప్రకటించిన ఈ చిత్రం రావడానికి చాలా సమయమే పట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. కానీ ఏమాత్రం టైమ్ వేస్ట్ చేయకుండా మరో సినిమాలో చేయాలనే ఆలోచనలో ఉన్నారు బన్నీ.ఈ క్రమంలోనే తన 22వ సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేయబోతున్నట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో గీత ఆర్ట్స్ సితార ఎంటర్టైన్మెంట్స్ లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారని సమాచారం. అయితే ఈ చిత్రాన్ని జెట్ స్పీడుతో పూర్తి చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోందట. ఈ సినిమా షూటింగ్ 2024 సమ్మర్ అనంతరం పట్టాలెక్కే అవకాశం ఉందని గీతా ఆర్ట్స్ కు చెందిన బన్నీ వాసు తెలిపారు.అయితే కేవలం ఎంటర్ టైన్ మెంట్ మాత్రమే కాకుండా బన్నీని మాస్ యాంగిల్ లో చూపించాలని త్రివిక్రమ్ అనుకుంటున్నారట. యాక్షన్ డోస్ కూడా పెంచి గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. మరి చూడాలి వీరిద్దరి కాంబోలో రాబోయే చిత్రంలో ఎవరెవరు నటించబోతున్నారు ఎలాంటి కథను తీసుకోబోతున్నారనేది.ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ మహేష్ బాబుతో ఎస్ఎస్ఎంబీ28 సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఆ సినిమా 2024 సంక్రాంతికి విడుదల కానుంది. అయితే ఈ చిత్రం షూటింగ్ పూర్తయిన వెంటనే బన్నీ పుష్ప-2 చిత్రీకరణ అయిపోగానే వీరిద్దరి కాంబో సినిమా పట్టాలెక్కుతుంది. అలాగే ఈ చిత్రం తర్వాతే అల్లు అర్జున్ సందీప్ వంగాల చిత్రం ప్రారంభం అయ్యే ఛాన్స్ ఉన్నట్లు తలుస్తోంది.

# వెంకటేష్ సైంధవ్ తర్వాత ప్లాన్ ఏంటి..?



విక్టరీ వెంకటేష్ ప్రస్తుతం సైంధవ్ సినిమా చేస్తున్నాడు. హిట్ సీరీస్ లను డైరెక్ట్ చేసిన శైలేష్ కొలను ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. కొద్దికాలంగా వెంకటేష్ నుంచి ఫ్యాన్స్ ఆశించే మాస్ సినిమాగా సైంధవ్ వస్తుంది. ఈ సినిమాలో వెంకటేష్ కంప్లీట్ యాక్షన్ హీరోగా కనిపించనున్నారు. ఈ సినిమా మెడికల్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో వస్తుందని తెలుస్తుంది. ఆల్రెడీ వెంకటేష్ గతంలో గణేష్ సినిమా కూడా ఇలాంటి కాన్సెప్ట్ తోనే వచ్చింది. అయితే శైలేష్ ఈసారి కొత్తగా చూపించబోతున్నారని తెలుస్తుంది.ఇక ఈ సినిమా తర్వాత వెంకటేష్ ప్లాన్ ఏంటన్నది ఎవరికీ అర్థం కావట్లేదు. యువ డైరెక్టర్ ని కొన్నాళ్ల నుంచి హోల్డ్ లో పెట్టిన వెంకటేష్ త్రివిక్రం తో సినిమా చేయాల్సి ఉన్నా కుదరట్లేదు. వెంకటేష్ 75వ సినిమాగా సైంధవ్ క్రేజీ ప్రాజెక్ట్ గా రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత వెంకటేష్ భారీ ప్రాజెక్ట్ చేయాలని ఫిక్స్ అయ్యారు. ఈమధ్య స్టార్ హీరోలే కాదు యువ హీరోలు కూడా పీరియాడికల్ డ్రామా అంటూ పెద్ద స్కేల్ లో సినిమా చేస్తున్నారు. వెంకటేష్ కూడా అలాంటి సినిమా ఒకటి తన ఫ్యాన్స్ కి అందించాలని ఫిక్స్ అయ్యారట.ప్రస్తుతం అలాంటి కథ కోసం వేట మొదలు పెట్టారని తెలుస్తుంది. కథ సెట్ అవ్వగానే వెంటనే ఆ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేస్తారని తెలుస్తుంది. వెంకటేష్ మాత్రం ఈసారి పెద్ద ప్లానింగ్ లోనే ఉన్నట్టు అర్థమవుతుంది. తప్పకుండా ఈసారి దగ్గుబాటి ఫ్యాన్స్ కి అదిరిపోయే సినిమా ఇచ్చేస్తాడని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. యువ హీరోలతో అయినా స్టార్ హీరోలతో అయినా మల్టీస్టారర్ అంటే రెడీ అనే వెంకటేష్ త్వరలోనే మరో మల్టీస్టారర్ సినిమా కోసం రెడీ అంటున్నాడట.ఆ కథ కూడా ప్రస్తుతం చర్చల దశలో ఉందని తెలుస్తుంది. త్వరలో ఒకేసారి రెండు సినిమాలతో వెంకటేష్ తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నారు. దగ్గుబాటి ఫ్యాన్స్ కి ఈసారి పక్కా మెగా ట్రీట్ ఉండబోతుందని తెలుస్తుంది. సైంధవ్ సినిమా మాత్రం ఈ ఇయర్ ఎండింగ్ కి రిలీజ్ ప్లాన్ చేశారు. సైంధవ్ సినిమా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా రిలీజ్ ఫిక్స్ చేశారు.

# సంక్రాంతి సినిమాలు.. మరో కన్ఫ్యూజన్?

ప్రతి ఏడాది సంక్రాంతి వచ్చిందంటే స్టార్ హీరోల సినిమాలు ప్రేక్షకుల ముందుకి రావడానికి రెడీ అవుతూ ఉంటాయి. ఆ టైమ్ లో మూవీ రిలీజ్ అయ్యిందంటే కచ్చితంగా సక్సెస్ వస్తుందనే ఒక నమ్మకం చాలా మందిలో ఉంది. అందుకే సంక్రాంతి సీజన్ ని వదులుకోవడానికి ఇష్టపడరు. ఇదిలా ఉంటే వచ్చే ఏడాది సంక్రాంతికి ఇప్పటి నుంచి పోటీ మొదలైంది.ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్ట్స్ లో సంక్రాంతి రేసులో సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న సినిమా ఉంది. ఈ మూవీ రిలీజ్ డేట్ జనవరి 12గా ఇప్పటికే ఎనౌన్స్ చేసేశారు. ఇక శంకర్ కమల్ హాసన్ కాంబోలో రెడీ అవుతోన్న ఇండియన్ 2 చిత్రం కూడా సంక్రాంతికి రిలీజ్ కి సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.ఈ రెండు మూవీస్ కూడా పాన్ ఇండియా రేంజ్ లోనే రిలీజ్ అవుతున్నాయి. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ దర్శకత్వంలో చేస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ సంక్రాంతి రేసులోనే పోటీ పడుతోంది.అలాగే యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ వరల్డ్ మూవీ ప్రాజెక్ట్ కె కూడా సంక్రాంతికి జనవరి 12న రిలీజ్ కానుంది.ఇక ఈ సినిమాలలో ఇండియన్ 2 రెండు తెలుగు రాష్ట్రాలలో దిల్ రాజు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాడు. సినిమాకి సంబందించిన హక్కులు ఇప్పటికే సొంతం చేసుకున్నారు. అలాగే ఎస్ఎస్ఎంబి28 మూవీని నైజాంలో దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్ గా ఉన్నాడు. ఇక ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ వారే డిస్ట్రిబ్యూట్ చేసుకునే ఛాన్స్ కనిపిస్తోంది. దీంతో పాటు పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ అప్పటికి కాంపిటేషన్ లో ఉంటుంది.అయితే ఓజీ సినిమాని డిసెంబర్ లో రిలీజ్ చేస్తారని భావిస్తున్నారు. అదే జరిగితే ఉస్తాద్ సంక్రాంతి రేసులో ఉంటుంది. ఓజీ సంక్రాంతికి పోటీ వస్తే ఉస్తాద్ మరింత వెనక్కి వెళ్ళే ఛాన్స్ ఉందనే మాట వినిపిస్తోంది. మరి వీటిలో ఏది ముందు వస్తుందనేది ప్రస్తుతానికి క్లారిటీ లేదు.






# వంద కోట్ల క్లబ్బులో టైర్-2 హీరోలు ఏ సినిమాలంటే?

సంవత్సరం పొడవునా ప్రేక్షకులను అలరించేందుకు అందరు హీరోలు చాలా కష్ట పడుతుంటారు. ఇప్పుడు పులువురు మీడియం రేంజ్ హీరోలు టాప్ లీగ్ లో చేరడానికి గట్టిగా ట్రై చేస్తున్నారు. వరుస విజయాలను అందుకుంటూ తమ మార్కెట్ ని పెంచుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలోనే పాన్ ఇండియా ప్రాజెక్టులో సెట్ చేసుకుంటూ మార్కట్ విస్తరించుకుంటున్నారు. ఇప్పటి వరకు టాలీవుడ్ ఇండస్ట్రీలో వంద కోట్లు సాధించిన టైప్-2 హీరోల చిత్రాలు ఏవో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

1. నాని

నేచురల్ స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా వచ్చిన తాజా చిత్రం దసరా బాక్సాఫీసును షేక్ చేసింది. నాని కెరియర్ మొత్తంలో అత్యధిక కలెక్షన్లు వసూలు చేసిన చిత్రంగా నిలిచి ప్రపంచ వ్యాప్తంగా రూ.63.55 కోట్ల షేర్ రూ.115.60 కోట్ల గ్రాస్ వచ్చింది.

2. సామ్ ధరమ్ తేజ్

మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ హీరోగా ఇటీవలే వచ్చిన విరూపాక్ష చిత్రం ఆయన కెరియర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ కలెక్షన్లు రాబట్టి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది.

3. విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ రష్మిక మందన్న హీరో హీరోయిన్లుగా పరుశురాం దర్శకత్వంలో తెరకెక్కిన గీత గోవిందం సినిమా బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లనే సాధించింది. ఈ చిత్రం 100 కోట్ల క్లబ్ లో చేరి అందరినీ షాక్ కు గురి చేసింది.

4. వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ విక్టరీ వెంకటేష్ హీరోలుగా అనిల్ రావుపూడి దర్శకత్వంలో వచ్చిన ఎఫ్2 ఎఫ్3 సినిమాలు హిట్టుగా నిలిచాయి. ఈ రెండు సినిమాలు 100 కోట్లకు పైగా కలెక్షన్లను సాధించాయి.

5. రామ్ పోతినేని


యంగ్ అండ్ డైనమిక్ హీరో రామ్ పోతినేని దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా బాక్సాఫీసు వద్ద దుమ్ము రేపింది. ఈ సినిమాతో రామ్ పోతినేని వంద కోట్ల క్లబ్ లో చేరి అందిరనీ మెస్మరైజ్ చేశాడు.

6. వైష్ణవ్ తేజ్

మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా కృతి శెట్టి హీరోయిన్ గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచింది ఉప్పెన సినిమా. ఈ సినిమా కూడా 100 కోట్ల క్లబ్ లో చేరడంతో పాటు ప్రేక్షకుల మదిలో కూడా నిలిచిపోయింది.

7. నిఖిల్ సిద్దార్థ్

టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ హీరోగా చందూ మొండేటి రూపొందించిన కార్తికేయ-2 సినిమా సూపర్ డూపర్ హిట్టుగా నిలిచింది. ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.58.40 కోట్ల షేర్ రాబట్టుకొని రూ.121.50 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది.



# యాభై శాతం సబ్సిడీ తో జీలిగలు పంపిణీ

స్వప్నికా రెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్



నంద్యాలనంద్యాల మా ప్రతినిధి మే 25 విభారె న్యూస్ :- గురువారం నాడు నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోగల అర్ బీ కే సెంటర్ యందు యాభై శాతం సబ్సిడీ తో జీలుగలు. జెనుము విత్తనాలు రైతులకు పంపిణీ చేశామని నంద్యాల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ స్వప్నికా రెడ్డి తెలిపారు. . అగ్రికల్చర్ ఆఫీసర్ స్వప్నికా రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మండలానికి 350. క్వింటాళ్ల జీలుగలు. మరియు జెనుము 10 క్వింటాళ్ల విత్తనాలు ప్రభుత్వం కేటాయించినదని తెలిపారు. జీలుగలు 7900 రూఉందని. 50 శాతం సబ్సిడీ పోను 3950 రూ. తో రైతులకు ఇస్తున్నామని అలాగే జెనుము రేటు 8400 రూ. ఉండగా 50 శాతం సబ్సిడీ పోను రైతులకు 4200 రూ. ప్రకారం ఇస్తున్నట్లు తెలిపారు. కావలసిన వారు రైతు భరోసా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మండల అధికారులు. విలేజి అగ్రికల్చర్ అధికారులు. ఆర్ బీ కే అధికారులు రైతులు పాల్గొన్నారు.

# గోశాల నిర్మిద్దాం - గోవులను సంరక్షిద్దాం.


- ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కండి.



కర్నూలు మే 25 విభారె న్యూస్.శ్రీ సూర్య దేవాలయ ప్రాంగణమునందు శ్రీ దత్త గోశాల నిర్మాణం.గృహప్రవేశం చేస్తూ గోమాతని ఇంట్లోకి తీసుకువెళ్తాం మరి అలాంటి గోమాతకే ఒక ఇల్లుని ఇవ్వలేమా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు గోశాల నిర్మాణంలో మీరు భాగస్వాములు అవ్వండి. మనం చేస్తున్న గో సేవ మన కోసం కాదు మన తల్లి కోసం ఇది ఒక పని కాదు ఇది మన హిందూ ధర్మంలో ఒక భాగం కొన్ని లక్షలు కూడబెట్టి ఇల్లు కడతాం ఆ ఇంట్లోకి మనం వెళ్లడానికంటే ముందుగానే గోవును తీసుకువెళ్తాం. ఎందుకంటే సకల దేవతా స్వరూపం గోమాత గృహములోనికి ప్రవేశించి పావనం చేస్తే ఆ ఇల్లు అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో తులతూగుతుందని వేదవాక్కు.మరి అలాంటి గోమాతకి మనం ఒక గోశాలని నిర్మించి నీడ పట్టున ఉంచి పోషించలేమా రండి మీరు ఈ గోశాల నిర్మాణానికి ధన వస్తు రూపంలో సహాయ సహకారములు అందించగలరని కోరుకుంటున్నాము.సంప్రదించవలసిన నంబర్: 8896123777దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.ఇండియన్ బ్యాంక్ అకౌంట్ పేరు:శ్రీ అనఘా దత్త జ్ఞాన బోధ సభా ట్రస్ట్ కర్నూలు.అకౌంట్ నెంబరు:478683425ఐఎఫ్ఎస్సి కోడ్: ఎఆఎః000ఐ061 బ్రాంచ్: భాగ్యనగర్.

# భూగర్భ శాఖామంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే.

ఎమ్మిగనూరు మే 25 విభారె న్యూస్.పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గనుల భూగర్భ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం విజయవాడ కార్యాలయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే



# అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.



అక్రమ అడ్మిషన్లు, ఫీజుల దోపిడీ అరికట్టకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం.

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్

ఓర్వకల్, మే 25విభారె న్యూస్ :మండలంలోని అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజుల దోపిడీ పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండలం కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి సునంద గారి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజుల దోపిడీ పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి అడ్మిషన్లు నిర్వహించరాదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినప్పటికీ కూడా ప్రభుత్వం ఉత్తర్వులను మరియు నిబంధనలను తుంగలో తొక్కి,యథేచ్ఛగా అడ్మిషన్లు,పెద్ద పెద్ద హోర్డింగులు, రంగు రంగుల కరపత్రాలతో యాజమాన్యాలు ఇంటింటికి వెళ్లి, విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీటన్నింటినీ అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తెలుతూ,వారిచ్చే ముడుపులకు ఆశ పడి, చూసి,చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలను ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, మాకు అధికారుల అండ ఉందని అంటున్నారని అన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేస్తామనే మాటలు, నీటి మూటలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ అడ్మిషన్లు, అధిక ఫీజుల దోపిడీ లాంటి ఆగడాలకు అడ్డుకట్టవేయాలని లేనిపక్షంలో విద్యాసంస్థల ముందు ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు గోవర్ధన్,వలి,రాజేష్, కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్న.ఎస్.శరత్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు,కర్నూలు.

# సిద్దేశ్వరం అలుగుతోనే రాయలసీమ సస్యశ్యామలం



నంద్యాల మా ప్రతినిధి మే 25 విభారె న్యూస్ :-సిద్దేశ్వరం అలుగు కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా సంఘటితం కావలసిన అవసరం వుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పేర్కొన్నారు.గురువారం నంద్యాల మండలం బిల్లలాపురం, కొత్తపల్లి, మునగాల, పులిమద్ది, భీమవరం గ్రామాలలో ఈ నెల 31 న జరిగే సిద్దేశ్వర జలజాగరణ దీక్ష సందర్భంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించి గోడపత్రికలను విడుదల చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై ప్రజలలో సరియైన అవగాహన లేకపోవడం, ఐక్యమత్యం లేకపోవడంతోనే మనం నీటి ప్రాజెక్టులను సాధించుకోలేకపోయామని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి సాగునీటి ప్రాజెక్టులపై అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. సిద్దేశ్వరం అలుగును నిర్మిస్తే రాయలసీమలో త్రాగునీరు, సాగునీరుకు ఇబ్బందులు వుండవనీ, దీనివలన పారిశ్రామికంగా కూడా మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. సిద్దేశ్వరం అలుగును నిర్మించాలని కోరుతూ వేలాదిమంది ప్రజానీకంతో మే 31, 2016 న శంఖుస్థాపన నిర్వహించామని, అందులో భాగంగా శంఖుస్థాపన వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31 న సిద్దేశ్వర అలుగు సాధనకై జలజాగరణ దీక్షను నిర్వహిస్తున్నామని ఈ దీక్షలో వేలాదిమంది ప్రజానీకం విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాలలో భాస్కర్ రెడ్డి,పులిమద్ది సర్పంచ్ రఘురామిరెడ్డి, మునగాల మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, బిల్లలాపురం రామకృష్ణారెడ్డి, కొత్తపల్లె లక్ష్మిరెడ్డి, మహేశ్వరరెడ్డి, భీమవరం రామచంద్రారెడ్డి మరియు ఆయా రైతులు పాల్గొన్నారు..

# ప్రైవేటు స్కూల్ యందు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడ్మిషన్లు

పీ డీ ఎస్ యు.జిల్లా అధ్యక్షులు ఎస్ ఎమ్ డీ రఫీ

నంద్యాల మా ప్రతినిధి మే 25 విభారె న్యూస్ :- రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలకు కొ మ్ము కాస్తుందని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు రఫీ విమర్శించారు. రాష్ట్రంలో నిబం ధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు జరుపు తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందని గురువారం నంద్యాల నగరంలో ఎపి టీ ఫ్ కార్యాలయంలో పి డి.ఎస్.యు జిల్లా నాయకులు వినోద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్నారు. నారాయణ, శ్రీ చైతన్య, ఎస్ అర్, తో పాటు అనేక కళాశాలలు అనుమతులు లేకుండా విచ్చల విడిగా అడ్మిషన్లు నిర్వ హిస్తున్నాయన్నారు. విద్యార్థుల తో పాటు వారి తల్లితండ్రులను యాజమా న్యాలు మోసం చేస్తున్నాయన్నారు. ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగు తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి, అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లకు వత్తాసు పలుకుతూన్నారని విమర్శించారు. ఎలాంటి అనుమతులు రాకముందే ముందస్తుగా ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేద న్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ముడుపు లు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బ్రాం చ్కి అనుమతి తీసుకొని దానిపేరుతో రెండు మూడు బ్రాంచిలను నిర్వహిస్తున్నారన్నారు. అనుమతి ఒక చోట తరగతుల నిర్వహణ మరొక చోట చేస్తున్న విద్యాసంస్థలపై అధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలకు అనుమతి రాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనుమతి లేని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు...



# జూమ్ కన్ఫరెన్స్ ద్వారా నేర సమీక్షా సమావేశం



నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి .

నంద్యాల మా ప్రతినిధి మే 25 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జూమ్ మీటింగ్ ద్వారా ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ కు సంబందించి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు సూచించారు. హత్య కేసుల, కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే లారీ అసోసియేషన్ వారితో మాట్లాడి కంటేనర్ భారీ వాహనాలకు సీసీ కెమరాలు ఎర్పటు చేసుకోవాలని వివరించి అవగాహన కల్పించాలని మరియు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి.. పోలీస్ స్టేషన్ల వారీగా యు.ఎ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు,క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీసీ పీసి , తదితర కేసులను సమీక్ష చేశారు. ఈ మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు.. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై ఔఆఖూ కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి ఔఆఖూ కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ .రమణ సిఐ మరియు ఎస్ఐ లు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఐఏఎస్ 69 ర్యాంకుకు దూసుకెళ్లిన అంబికా జైన్.



ఎమ్మిగనూరు మే 25 విభారె న్యూస్.జాతీయస్థాయిలో ఐఏఎస్ లో 69 వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించిన ఎమ్మిగనూరు నివాసి అంబికా జైన్ కు పలువురు అభినందనలు తెలిపారు. స్థానిక జైన్ ఎలక్ట్రానిక్స్ యజమాని లలిత్ జైన్ కుమార్తె అంబికా జైన్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నివాసి అయినందుకు జిల్లా ప్రజలు, ఎమ్మిగనూరు పుర ప్రముఖులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు హర్షంను ప్రకటించారు. ఎమ్మిగనూరు శ్రీ వినాయక యువక మండలి సభ్యులందరూ అంబికా జైన్ ఇంటికి వెళ్లి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఆ వినాయకుడి ఆశీర్వాదం వల్ల ముందు ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వినాయకుని ఆశీస్సులు మీ కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190